

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో
# మట్టి విగ్రహాలనే పూజించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, (సూర్య బ్యూరో): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. కలెక్టరేట్ నందు శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయం నందు సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీడ్ గణేష్ విగ్రహాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 2వ పేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 7, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

# పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయితీలు



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్ )- శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు.శాంతిభద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం ముఖ్య ఉద్దేశం. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం వల్ల చాలా ప్రాంతాల్లో పోలీసుల పనితీరుతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. కానీ ఇప్పటికీ కొన్ని పోలీస్ స్టేషన్లలో ఈ విధానం అమలవడం లేదు.

వివరాలు 2 లో..




## రిజిస్ట్రేషన్ కార్యాలయానికి
# గ్రహణం

- ఇంచార్జీల పాలనతోనే నెగ్గుకొస్తున్న వైనం
- ఆరు నెలల్లో ముగ్గురికి స్థానచలనం

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఎందుకో తెలియదు కానీ గ్రహణం పట్టింది. జిల్లా కేంద్రంలో స్థానికంగా విధులు నిర్వహించాల్సిన సబ్‌రిజిష్టార్లు బదిలీపై ఇక్కడికి రావడం ఏం జరుగుతుందో తెలియదు కానీ వెంటనే మళ్లీ బదిలీపై వెళ్లి పోవడం తరచుగా జరుగుతుంది. 2లో



- నేనూ రైతునే.. రైతుల కష్టాలు నాకు బాగా తెలుసు..
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

# వరద బాధిత రైతాంగానికి కేంద్రం ప్రభుత్వం అండగా ఉంటుంది



ఖమ్మం, సూర్య బ్యూరో : శుక్రవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించే క్రమంలో తెలంగాణాకు కేంద్రం అన్ని విధాలా అండగా ఉండి ఆదుకుంటుందని ఖమ్మం జిల్లా ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆయన ఖమ్మం జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి, ఏరియల్ సర్వే చేశారు. ఈ క్రమంలో పాలేరులోని నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించిన తర్వాత రైతులనుద్దేశించి మాట్లాడారు. వరదలు వచ్చి, తీవ్రంగా నష్టోయిన తెలంగాణ రైతాంగానికి భరోసా ఇచ్చి ఆదుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తనను ఇక్కడకు పంపించారని, 2లో

# గోదావరిలో దూకి కానిస్టేబుల్ ఆత్మహత్య



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం క్లూస్ టీం కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శీలం నాగరమణారెడ్డి గోదావరి బ్రిడ్జి పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం భద్రాచలంలో చోటు చేసుకుంది. 2లో

# పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయితీలు

మొదటి పేజీ తరువాయి

అది ఆ ప్రాంత పరిస్థితుల ప్రభావమో లేదా పోలీసు అధికారుల పనితీరో కారణాలేమైనా కొన్ని స్టేషన్లలో పాత లక్షణాలు కనిపిస్తూనే ఉన్నాయి. చాలా చిన్న కేసులను కాంప్లికేటెడ్‌గా మార్చడం, పెద్ద కేసులను నీరుగార్చడం వంటి పరిణామాలు తరచూ జరుగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కూడా అలాంటి పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.ప్రధానంగా అశ్వారావుపేట,కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఈ సమస్య ఎక్కువగా ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### భూ పంచాయితీలూ

సాధారణంగా భూ లావాదేవీలకు సంబంధించిన విషయాల్లో పోలీసులు కలుగజేసుకోకూడదు. కానీ మెజారిటీ పోలీస్ స్టేషన్లలో సివిల్ పంచాయతీల సెటిల్‌మెంట్లకు పోలీసులు ప్రాధాన్యం ఇస్తున్నారు. అర్ధ, అంగ బలం ఉన్నవారితో మిలాఖత్ అవుతూ.. పేదలకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అశ్వారావుపేట ,కొత్తగూడెం సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో కూడా ఈ వివాదాలు తీవ్రమయ్యాయి. పోలీసులు తమకు ఉన్న అధికారాలను అడ్డంపెట్టుకుని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పోలీసుల నిబంధనలు వారికి అనుకూలమైన వారి దగ్గర ఒకలాగా.. వారికి అనుకూలంగా లేని వారి దగ్గర ఒకలా అమలు చేస్తున్నారనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి .

### స్టేషన్‌కు పిలిచి బెదిరింపులు

భూ వివాదాల పరిస్కారం కోర్ట్ లో తేల్చుకోవాలి .కానీ వారిని స్టేషన్ కి పిలిపించి నచ్చిన వారితో ములాఖత్ అయి మేము చెప్పేదే వేదం మేము చెప్పింది చేయాలి లేదంటే కేసులు పెట్టి లోపల వేస్తామని పోలీసులు సదరు బాధితులను బెదిరింపులకు గురిచేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి .ఎలాంటి గొడవలకు వెళ్లకుండానే ,పిర్యాదు చేయకుండానే తమను స్టేషన్ కి పిలిపించి బెదిరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి .

### విలేకరులే మధ్యవర్తులు

విలేఖరులం అని చెప్పుకునే కొంతమంది పోలీసులతో కలిసి మధ్యవర్తిత్వం వహిస్తూ స్టేషన్లకు వచ్చే కేసులపై సెటిల్మెంట్లకు వకాల్తా పుచ్చుకుని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు .పేరుకే వీరు విలేకరులు. రాయటం రాదు,కొట్టటం రాదు కానీ ఉదయం నుండి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ల చుట్టూనే తిరుగుతుంటారు .పోలీసులు వీరికి ఎందుకు ఇంతగా ప్రాధాన్యం ఇస్తున్నారో...కులం గజ్జి ఏమైనా ప్రవహిస్తుందా అని అర్ధం కానీ ప్రశ్నగా మారింది న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తే బడా బాబులకు ,డబ్బున్నోడికి జరిగే న్యాయం తమకు జరగటం లేదని వాపోతున్నారు . స్టేషన్లలో ఉన్నటువంటి సి సి కెమెరాలను జిల్లా ఉన్నతాధికారి పరిశీలిస్తే పలుమార్లు స్టేషన్లకు వచ్చిపోయేదెవరు ,సెటిల్మెంట్లకు తెరలేపుతోందెవరో తెలుస్తుందంటున్నారు మేధావులు .

# రిజిస్ట్రేషన్ కార్యాలయానికి గ్రహణం

మొదటి పేజీ తరువాయి

గడిచిన 6 నెలల కాలంలో ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్లు స్థానచలనం అయ్యారంటేనే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు. ఇక్కడ పనిచేసే సిబ్బంది పాతుకుపోవడం వల్లనే కొత్తగా వచ్చిన ఏ ఒక్క సబ్ రిజిష్టార్‌ను సక్రమంగా విధులు నిర్వహించకుండా చేయడంతో పాటు వారికున్న పరిచయాలను ఉపయోగించుకొని బదిలీలు చేయిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంచార్జీలుగా వచ్చిన వారిని సైతం తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నాలు చేయడం ఆ ప్రయత్నాలు విఫలమైతే వెనువెంటనే లిఖితపూర్వక ఫిర్యాదులు చేయించి బదిలీలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రభుత్వ ఖజానాకు నిధులు తీసుకురావాల్సిన రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధిపత్య పోరువల్ల పరిస్థితి ఇంతదాక వచ్చిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి సబ్‌రిజిష్టార్‌ను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకుంటారో... లేదో... వేచి చూడాల్సిందే.

# గోదావరిలో దూకి కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

ఆర్ధిక పరిస్థితులు బాగో లేకపోవడం వల్లే ఆయన ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. 2000 బ్యాచ్‌కి చెందిన ఈయన జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. నాలుగు సంవత్సరాలుగా క్లూస్ టీం కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగరమణారెడ్డికి భార్య, బీటెక్ చదివే కుమారుడు ఉన్నారు. భద్రాచలం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వరద బాధిత రైతాంగానికి కేంద్రం ప్రభుత్వం అండగా ఉంటుంది








మొదటి పేజీ తరువాయి

కేంద్రం తప్పనిసరిగా ఆదుకుంటుందని, రైతులెవరూ అధైర్యపడొద్దని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి మోదీ ఆదేశాల మేరకు తాను వరదల్లో తీవ్రంగా నష్టపోయిన ప్రజలు,రైతుల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు ఖమ్మంజిల్లాలో ఏరియాల సర్వే చేశానని, ఇక్కడ నుంచి హైదరాబాద్ వెళ్ళి సీఎంతో కూడా సమావేశమై, ప్రధాన మంత్రికిని వేదిస్తానని చెప్పారు. ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి, జిల్లాలోని వరద బాధితులను అన్ని విధాలా ఆదుకునేందుకు కార్యాచరణతో ముందుకెళతామని చెప్పారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని పాలేరు, మధిర, తదితర నియోజకర్గాల్లో పెద్ద ఎత్తున వరి, మొక్కజొన్న, మిరి,వత్తి వంట పొలాలు దెబ్బతిన్నాయని, రైతుల ఆవేధన తనకు అర్ధమైందన్నారు. తాను మంత్రులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఏరియల్ సర్వే చేశానని, వరదల్లో మునిగి నాశనమైన అన్ని పంట పొలాలను పరిశీలించానని, పరిస్థితి ఎంతో హృదయవిదారకంగా ఉందన్నారు. రైతులతో కూడా మాట్లాడానని, వారు ఎంతో బాధలో ఉన్నారని, వంటలు పూర్తిగా దెబ్బతిని కన్నీరుమున్నీరవుతున్నారని, తనకెంతో బాధగా ఉందన్నారు. వరదల్లో ఒక్క పంటలే కాదు.. పశువులు,ఇళ్లలోనిసామాన్లు, సర్వం కోల్పోయరని అన్నారు. బయట అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి వంటలు సాగు చేశారని, అదంతా వరదనీటి పాలైందన్నారు. కేంద్రం మేమంతా తోడుగా ఉన్నామని, ధైర్యంగా ఉండాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన విపత్తు నిధులను వాడు కోలేకపోయారని అన్నారు. తామ రాజకీయాలు చేయడానికి ఇక్కడికి రాలేదని, కేంద్రం ఇచ్చిన నిధులను వాడుకుని ఉన్నట్లయితే మళ్ళీ కొత్తగా నిధులు వస్తాయని, వచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం వసబీమా యోజన పథకాన్ని అమలు చేయలేదని, కేంద్రం చేస్తానన్న ఒప్పుకోలేదన్నారు. అంతేకాకుండా కేంద్రం ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అమలు చేయలేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఏం చేయాలో ఆలోచన చేస్తున్నామని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కంటతడి పెట్టుకోవదని, నరేంద్రమోడీ అండగా ఉన్నారని చెప్పారు. మళ్ళీ వంటలు సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు కావాల్సి ఉందని, ఎంత నష్టం జరిగిందో పరిశీలించామని చెప్పారు. సాయం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి, నిర్ణయం తీసుకుని, రైతులను ఆదుకోవడం జరుగుతుందని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

### మంత్రులతో కలిసి ఏరియల్ సర్వే :

అంతకముందు మధిర నియోజకవర్గంలోని మధిర, ఎర్రుపాలెం, ఖమ్మం నగరం, మున్నేరు శివారు ప్రాంతాలు, పాలేరు నియోజవకవర్గంలోని పలు ప్రాంతాల్లో కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టి విక్రమార్కతో కలిసి, హెలీకాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి, వరదలకు దెబ్బతిన్న వంట పొలాలు, ఇళ్లను పరిశీలించారు. ఖమ్మం నగరంలో మున్నేరు వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలను, పాలేరు నియోజకవర్గంలో దెబ్బతిన్న వంటల పొలాలను హెలీకాప్టర్ నుంచి పరిశీంచారు. ఈ సందర్భంగా పాలేరులో వరదలకు కొట్టుకుపోయిన పాలేరు మెయిన్ కాల్వను పాలేరును పరిశీలించారు. ఆ తర్వాత కూసుమంచి మండలం నర్సింహుల గూడెం సమీపంలోని నానుతుండా లో వరదలకు దెబ్బతిన్న వంట పొలాలను, పాలేరులో సాగర్ కాల్వకు వడిన గండిని కేంద్ర మంత్రులు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. తాము వరదల వల్ల పెద్ద ఎత్తున పెట్టుబడి నష్టపోయామని, వేలాది ఎకరాల్లో వరి, ఇతర వంటలను సర్వం కోల్పోయామని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు.ఆదుకోకపోతే తమకు చావే శరణ్యమని కేంద్ర మంత్రి ఎదుట రైతులు రోధించగా, కేంద్ర మంత్రి వారిని పట్టుకుని కంటతడి తూడ్చి, గుండెకు హద్దుకుని , ఓదార్చి అధైర్యపడద్దు మీకు మేమున్నాం అని ధైర్యంగా ఉండాలనిఅన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2వేల మట్టి గణపతులను అందించనున్నట్లు చెప్పారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి, చెరువులను కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహలతో చెరువులు కలుషితమవుతాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సహాయ శిక్షణ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్ విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ డే...




**కొత్తగూడెం సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా లో శుక్రవారం ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో సీనియర్ జర్నలిస్టులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ... ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా జర్నలిస్ట్ లు పని చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల్ని కేటాయించాలని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. విధినిర్వహణలో కుటుంబాన్ని సైతం వదిలి వార్తల సేకరణలో నిమగ్నమైన జర్నలిస్టును ప్రభుత్వం అన్ని విధాలుగా చేయుతనివ్వాలని కోరారు.

# ఉపరితల గనులు, డిపార్ట్ మెంట్‌లకు బదిలీలలో పారదర్శ్యపాటించాలి

## సమస్యలపై జి యం శ్యామ్ సుందర్ కు వినతి పత్రాన్ని అందించిన నాగెల్లి



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస)** భూపాల పల్లి, శ్రీరాంపూర్, మందమర్రి,రామగుండం,కొత్తగూడెం ఏరియాల నుంచి సీనియారిటీ ప్రాతిపదికన 61 మంది అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్ లను సింగరేణి యాజమాన్యం మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని కి ట్రాన్స్ ఫర్ చేయడం జరిగిందని వారిని ఉపరితల గనులకు డిప్యూటేషన్ పై పంపించే అవకాశం ఉంటె తప్పనిసరిగా సీనియారిటీ ప్రామాణికంగా తీసుకొని ఆసక్తి గల కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన తర్వాతే ఉపరితలం గనులు డిపార్ట్ మెంట్ లకు అవకాశం కల్పించాలని కోరుతూ ఏరియా యస్ ఓ టూ జి యం శ్యామ్ సుందర్ కు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వినతి పత్రాన్ని అందించారు.కొత్తగూడెం రీజియన్ పరిధి ఏరియాలకు చెందిన వారంత కారుణ్య, డిపెండెంట్ నియామకాల ద్వారా సింగరేణి లో కొలువులో చేరే సమయంలో కొత్తగూడెం రీజియన్ లో ఖాళీలు లేకపోవడం వల్ల వారందరికీ పోస్టింగ్ ఇతర ఏరియాలలో ఇవ్వడం మూలంగా వారంత కుటుంబాలకు,తల్లిదండ్రులకు దూరంగా ఉండి విధులు నిర్వహిస్తు పడే బాధలను,ఇబ్బందులను యాజమాన్యం గుర్తించి వారందరి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మణుగూరు ఏరియా నందు ఖాళీలను గుర్తించి యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేయడం దానికి యువ కార్మిక వర్గం దరఖాస్తులు చేయడం అందులో సీనియారిటీ ఆధారంగా 61 మంది యువ కార్మికులకు మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని కి పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు..వారంత ఇప్పటికే రిపోర్టింగ్ చేయడం జరిగిందని తెలిపారు.. రిపోర్టింగ్ చెసే సమయంలో యాజమాన్యం ఓ.డి ఇచ్చే అవకాశం కల్పించిందని దానిని మణుగూరు ఏరియాకు రిపోర్టింగ్ చేసిన వారికి కూడా వర్తింప చేయాలని ఆయన సూచించారు..కొండాపురం గని నందు ఉత్పత్తి పనులు ప్రైవేట్ వారు చేపట్టడం మూలంగా గని నందు అదనంగా ఉన్న వారందరినీ ప్రతిసారి డిప్యూ టెషన్ పై ఉపరితల గనులు డిపార్ట్ మెంట్ లకు పంపించడం జరుగుతుందని అదే తరహాలో ఇప్పుడు కొత్తగా రిపోర్ట్ చేసిన వారి నుంచి కూడా దరఖాస్తులు స్వీకరించి సీనియారిటీ ప్రాతిపదికన ఉపరితలంకు అవకాశం కల్పించాలని కోరారు... డిప్యూటె షన్ పై ఇప్పటికే కొన్ని కార్మిక సంఘాలు ఆర్థిక దోపిడీకి సిద్ధం అవుతున్నట్టు ఏరియా లో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయని కులాలకు, మతాలకు, వర్ణాలకు, వర్గాలకు, జాతులకు తావు లేకుండా సీనియారిటీ ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.. పైరవీలకు ప్రాధాన్యత ఇస్తే సహించేది లేదని అర్హులైన ప్రతి కార్మికుడికి న్యాయం చేయాలని కోరారు..గతంలో కొన్ని కార్మిక సంఘాలు ఒత్తిడి మేరకు ఏలాంటి నిబంధనలు పాటించకుండా యాజమాన్యం కక్ష్య పూరితంగా కొంతమంది సర్ఫేస్ జనరల్ మజ్దూర్ లను ఓ. సి 2 కు పంపించడం జరిగిందని ఆరోపించారు.. ఆలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వినతి పత్రం లో పొందుపరిచి అందించారు... ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్,మస్తాన్,ఆపరేటర్ ముకేశ్, పడ్డం శ్రీనివాస్, జి యం అఫీస్ ఫిట్ సెక్రటరీ బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరదలవల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలం కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యవర్గ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అకాల వర్షంతో వచ్చినటువంటి వరదలలో నష్టపోయిన రైతుల పంట పొలాలను మాట్లాడుతూ రైతులు ఇప్పటికే ఎకరానికి 30 వేల రూపాయల దాకా పెట్టుబడి పెట్టారని ప్రకృతి వైపరీత్యంతో వచ్చినటువంటి వరదల్లో వారి పొలాల్లో ఇసుక మేటలు వేసి, కొట్టుకుపోయి తీవ్రంగా నష్టాలకు గురి అయ్యున్నారు, ఇప్పటికే వానకాలం సీజన్ మొదలైనప్పటి నుంచి అప్పులు తెచ్చి పంట సాగు చేశారని ఈ అకాల వర్షం వారిని ఇంకా నష్టపోయేటట్టు చేసిందని అన్నారు.వరదల్లో నష్టపోయిన రైతుల పొలాలను అధికారులు తక్షణమే పరిశీలించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. అలాగే వరద ఇళ్లల్లోకి వచ్చి నష్టపోయిన కుటుంబాలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని మరియు పూర్తి గా దెబ్బతిన్న ఇండ్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలోసిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్,వేల్పుల మల్లికార్జున్,మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్,ఈనపల్లి పవన్ సాయి, అక్కెనపల్లి నాగేంద్రబాబు, నాగరాజు,లింగయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాలతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయి

## 2024-25 వార్షిక క్రీడలను ప్రారంభించిన ఇల్లందు జియం ఆనంద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** -సింగరేణి కార్మికులకు క్రీడలు స్నేహ సంబంధాలను మెరుగు పరచడమే కాకుండా మానసికంగా ఆరోగ్యవంతులుగా ఉండడానికి దోహదపడతాయని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ చేస్తున్నారు.వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ గేమ్స్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో 2024-25 వార్షిక క్రీడా పోటీలను స్థానిక సి ఆర్ క్లబ్ నందు ఆనంద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతగానో దోహదపడతాయని, డిపార్ట్మెంట్ క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శనతో రాణించి రీజినల్ స్థాయిలో, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పథకాలు సాధించి సింగరేణి సంస్థకు ,ఎ ఇల్లందు ఏరియాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని తెలిపారు. అనంతరం ఇల్లందు ఏరియాకు నూతనగా కేటాయించిన బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడా సామాగ్రిని ప్రారంభించారు. అదేవిధంగా ఈరోజు టేబుల్ టెన్నిస్, షటిల్ , బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనబోతున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం పర్సనల్ జీవి మోహన్ రావు, అధికారుల సంఘ ప్రతినిధి శ్రీనివాసరావు, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిత్య సంఘం ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేష్ సింగ్, జనరల్ కెప్టెన్ అన్వర్ ఇతర అధికారులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకుందామని, పర్యావరణ పరిరక్షణకు మనమందరం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో సకల విఘ్నలు తొలగిపోవాలని అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. గ్రామాలలో యువత కూడా నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా కలిసిమెలిసి సోదర భావంతో నిర్వహించుకోవాలని, వినాయకుని నిమజ్జనం రోజు చెరువు వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి భాద్యత

## మట్టి గణేష్ ప్రతిమలు పంపిణీ చేసిన జియం ఆనంద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** – పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దీని మూలంగా ముందు తరాల వారికి ఆహ్లాదకరమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించిన వాళ్లం అవుతామని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. స్థానిక సీఈఆర్ క్లబ్లో ఏర్పాటు చేసిన గణేష్ మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడారు. ఇల్లందు ఏరియా లోని ఉద్యోగులకు, కార్మిక వాడలకు మరియు పట్టణ ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. సింగరేణి కాలరీస్ ప్రతీ ఏడాది పర్యావరణ హిత చర్యల్లో భాగంగా అన్ని ఏరియాల్లో యాజమాన్యం ఉచితంగా పర్యావరణహిత చర్యగా మట్టి వినాయక ప్రతిమలను కార్మికులకు పంపిణీ చేస్తోందని, ఈ ఏడాది కూడా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కావున ఉద్యోగులు ఈ పర్యావరణ హిత గణపతి తమ ఇంటి వద్ద ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం పర్సనల్ జీవి మోహన్ రావు, అధికారుల సంఘ ప్రతినిధి శ్రీనివాసరావు, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిత్య సంఘం ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి సెక్టర్లో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహణ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి ఐసిడిఎస్ సెక్టారు లో పోషణ్ అభియాన్లో భాగంగా పోషణ మాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టేకులపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యం లో నిర్వహించారు. బాలామృతంలో ఉడక బెట్టిన గుడ్లు, తల్లులకు. బాలామృతంను పిల్లలకు ఏలా పెట్టాలి, ఎన్ని రకాలుగా చేసి పిల్లల తినిపించాలని తల్లులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. అనంతరం ప్రతిజ్ఞా చేయించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ కేఎం . తార, సెక్టారు సూపర్ వైజర్ కే .అనురాధ, అంగన్వాడి టీచర్లు జి ఇందిరమ్మ, కే భద్రమ్మ, డి పద్మ ఆశాకార్యకర్త బి పద్మావతి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# కారుకొండ బౌద్ధ ధ్యాన మందిరాలను అభివృద్ధిలోకి తెస్తాం

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- కారుకొండ గుట్టలపై ఉన్న ప్రాచీన కాలం నాటి బౌద్ధ ధ్యాన మందిరాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ గుట్టలపై ఉన్న బౌద్ధ ధ్యాన మందిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధ్యాన మందిరాల విశిష్టత, చరిత్రను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనేక దశాబ్దాల క్రితం బౌద్ధ మతస్థులు ఏర్పాటు చేసుకున్న ధ్యాన మందిరాలు గుహలు ఎంతో ఆకర్షణగా ఉన్నాయని,వీటిని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కారుకొండ గుట్ట పరిసరాల చుట్టూ రక్షణ కల్పించి సోలార్ లైటింగ్ ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తెస్తామని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నాటి ఆనవాళ్లను చెక్కుచెదరకుండా రక్షించడమే అందరి బాధ్యతని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు విరివిగా మొక్కలను నాటిస్తామని తెలిపారు. ఆయన వెంట లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీఓ శ్రీనివాసరావు, బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ అధ్యక్షులు ఆంతోటి నాగేశ్వరరావు, అధ్యక్ష,కార్యదర్శులు కొచ్చర్ల కమలా రాణి,మారపాక రమేష్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, సింగరేణి డివైజిఎం బీభత్స, ఉపాధి హామీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల పి హెచ్ ఎస్ సి ని సందర్శించిన డిఎంహెచ్ వో భాస్కర్ నాయక్..



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )- లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల పి హెచ్ ఎస్ సి ని డిఎంహెచ్ వో భాస్కర్ నాయక్ శుక్రవారం సందర్శించారు. అక్కడి రికార్డులను తెప్పించి పరిశీలించారు. సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. జ్వరాలు ప్రబలే ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల ప్రజలు, రైతులకు గుంపెన సొసైటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు వినాయక చవితి పండగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ సకల శు భాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వర ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరజల్లాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సీపీఐలో చేరిక







ప్రజాసమస్యల పరిష్కారం, పార్టీ విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలి

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

సుజాతనగర్, : సుజాతనగర్ మండలం, గరీబ్ పేట గ్రామపంచాయతి పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 60 కుటుంబాలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల్లో చేరారు. ఈ మేరకు గరీబ్ పేట గ్రామంలో శుక్రవారం జరిగిన పంచాయతి స్థాయి సమావేశం సందర్భంగా వీరికి నాయకులు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టంవచ్చినా వారికి అండగా నిలబడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన త్రాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి ఈ సమస్యలను అధిగమించేందు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరి చేయించిన నిధులతో రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యాయని, పెండింగులో ఉన్న త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గ్రామస్థాయి నాయకత్వం కృషిచేయాలని తద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. నున్న లక్ష్మయ్య, యెనక భిక్షమయ్య, బత్తుల కొండయ్య, నున్న నగేష్, పద్దం సత్యం, మద్రి లింగయ్య, ఉప్పలయ్య, మద్రి మల్లికార్జున్ నేతృత్వంలో 70 కుటుంబాలు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, బి రాంబాబు, గణేష్, చారి, రాములు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని మండల పరిషత్ అధికారులు






- 12 గంటల దాటిన ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయి
- గంటల కొద్ది నిరీక్షిస్తున్న సామాన్య ప్రజలు వృద్ధులు
- మధ్యాహ్నం వరకు కనిపించని ఎంపీఓ

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయ అధికారుల తీరు మారడం లేదు. అధికారులు కార్యాలయానికి ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సామాన్య ప్రజల సైతం అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయం దాటినప్పటికీ అధికారులు కార్యాలయానికి వచ్చిన పాపాన పోలేదు. దీనితో గంటలకొద్దీ అధికారుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నత స్థాయి అధికారులు కాస్త దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు. వర్షాలతో గ్రామాల్లో నెలకొన్న పరిస్థితిని చెప్పుకుందామంటే అధికారి ఒక్కరు కూడా కనిపించని పరిస్థితి. ముఖ్యంగా గ్రామపంచాయతీలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను పట్టించుకోవలసిన మండల పంచాయతీ అధికారి కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా ఏ అధికారి రాకపోవడంతో మండల ప్రజలు ఎంపీఓపై మండిపడుతున్నారు. మా సారు ఆఫీస్ కి రారు ఏం చేసుకుంటావో చేసుకో కంప్యూటర్ ఆపరేటర్ ఎంపీఓ ఛాంబర్ కి వెళ్లిన విలేకరులతో అక్కడ పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ దురుసుగా వ్యవహరించడం విస్మయానికి గురిచేసింది. మా సారు ఆఫీస్ కి రారు మీరేం చేసుకుంటావో చేసుకోండని ఫోటో తీయడానికి వీలు లేదు అంటూ విలేకరిపై దురుసుగా ప్రవర్తిస్తూ గొడవకి దిగాడు. ఎంపీఓ రోల్లపాడు జిపి లో ఉన్నాడని బుకాయించడమే కాకుండా మండల కార్యాలయానికి అంతా నేనే అనే విధంగా మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేసింది. కానీ ఆ సమయంలో ఎంపీ ఓ మండలానికి వెలుపల ఉన్నాడనేది సమాచారం. ఎంపీఓ తీరుపై మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు సైతం నిరసనగా ఉన్నారని తెలిసింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీఓపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు. మండల వ్యాప్తంగా కొంతమంది అధికారులు డ్యూటీ పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని సమయపాలన అసలే పాటించడం లేదని ఎన్నిసార్లు వారిని మందలించిన తీరు మారడం లేదని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని అనుసరిస్తే గాని అధికారులలో మార్పు రావచ్చని ప్రజలు కోరుతున్నారు.

# డ్రై డే పాటించండి : వైద్యాధికారి ప్రియంక

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఇంటి పరిసరాల్లో నీటి నిలవలేకుండా డ్రైడే పాటించాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే ప్రియాంక సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఎర్రగుంట పీహెచ్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని వైద్యాధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిలవలను పూర్తిగా తొలగించి దోమల పెరుగుదలను అరికట్టాలని, దోమల వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి దగ్గు జలుబు జ్వరం సాధారణ వ్యాధుల గ్రస్తులను పరీక్షించి ఔషధాలను పంపిణీ చేశారు. జ్వర పీడితులనుండి రక్త నమూనాల సేకరించి ల్యాబ్ కు పంపించారు. మండలంలో గత వారం రోజులుగా అత్యధిక వర్ష ప్రార్థన నమోదైన ప్రాంతాల్లో దోమల ఉధృతి అనూహ్యంగా పెరిగే అవకాశం ఉన్నదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ





కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, ప్రకాష్ రావు, వాణి, రాందాస్, ఆశా కార్యకర్తలు సుశీల, స్వరూప రాణి, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మువ్వా జన్మదిన వేడుకలు




**కల్లూరు టౌన్, సూర్య న్యూస్(సెప్టెంబర్06):** పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు మంత్రి పొంగులేటి,మువ్వా ముఖ్య అనుచరులు కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య జిల్లా కార్యదర్శి కాటేపల్లి కిరణ్ కుమార్,మాట్టూరి జనార్దన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు .శుక్రవారం మువ్వా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి, మువ్వా అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాం క్షలు తెలియచేసారు..ఈ సదర్భంగా మాట్లా డుతూ నిరంతరం ప్రజలు,వు రైతుల శ్రేయస్క రం కోసం నేనున్నా అనేభరోసా కలిపించే మంచి మనసున్న గొప్ప నాయకులు అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అని ఆపద అంటే నేనున్నానని భరోసా కల్పించే ఏకైక నాయకుడు అని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో వరద ప్రాభవం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నా పుట్టినరోజులు వేడుకలు జరపొద్దని, ఎవరైతే వరద బాధితులు ఉన్నారో వారికి సహాయం చేయాలని సూచించడంతో కల్లూరు నుంచి మంత్రి పొంగులేటి తరపున పాలేరు నియోజకవర్గంలో వరద బాధితులకు లక్షా యాభైవేల రూపాయలతో నిత్యావసర సరుకులను సుమారు 200 కుటుంబాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. పుట్టినరోజు పురస్కరించుకొని 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన దుర్గ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కొండూరి కిరణ్ , షేక్ అఫ్రోజ్, బాలసాని లక్ష్మణ్, రామిరెడ్డి,మత్తి గోపాల్, గంధ్రపు అనిల్, రాజేష్, శ్రీకాంత్, ఫణి,శముల్లా, రవి, చోటే ,సారధి, పండు, మల్లేష్, బొజ్జయి, రాధాకృష్ణ, ముల్లంగి రమేష్ తదితరులు పాల్గున్నారు.

## మున్నేరు వరద బాధిత కుటుంబాలకు సిపిఎం ఆధ్వర్యంలో దుస్తులు,నిత్యావసరాల పంపిణీ



**వైరా.సూర్యమేజర్ న్యూస్::–** శని ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాల మున్నేరు వరద బాధిత కుటుంబా లకు సిపిఎం పిలుపు మేరకు వైరా బోడేపూడి భవన్ కు అనేక మంది తమకు తోచిన విధంగా వస్తు రూపం లో అందజేయడం జరిగింది. శుక్రవారం సిపిఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కార్యదర్శి వర్గ సభ్యులు, మచ్చా మణి,బొంతు సమత కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు, మాడపాటి సుజాత,యనమద్ది రామకృష్ణ , వివేక్, రాజేష్ బృందం ఖమ్మం లో బాధితులకు అందజేయడం జరిగింది, వస్తు రూపం లో సహకరించిన ప్రతిఒక్కరికీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీడీపీవో నిర్మల జ్యోతి

### –ప్రభుత్వ వైద్యులు నవ్యకాంత్, వైద్యురాలు మౌనిక




**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 6 :** ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి నందు కల్లూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండలములో ఉన్న తీవ్ర లోప పోషణ ఉన్న సీవియర్ ఎక్యూట్ మల్ న్యూట్రిషన్ ఎస్ ఏ యం మోడరేట్ ఎక్యూట్ మల్ న్యూట్రీషియన్ యం ఏ యం పిల్లలను సీడీపీఓ నిర్మల జ్యోతి ఆదేశాల మేరకు వైద్యులు నవ్యకాంత్ , మౌనిక చే పిల్లలకు వైద్య పరీక్షలు చేయించి లోపపోషణ గురి అయిన పిల్లల్ని న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ యన్ ఆర్ సీ కి పంపి వారికి బలామృతము అలాగే పౌష్టికాహారము గురించి మెడికల్ అసెస్మెంట్ చేసి వారికి సలహాలు చూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీ డీ పీ ఓ నిర్మల జ్యోతి , పి.హెచ్.సి వైద్యులు నవ్య కాంత్ మౌనిక, పీహెచ్ఎన్ సూపర్వైజర్స్ సుజాత, సంధ్య, వెంక టమ్మ, భవాని , అంగన్వాడీ టీచర్స్ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## 46వ డివిజన్‌లో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

### –చేసిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం (సూర్య బ్యూరో)** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీ వ్రంగా నష్టపో యిన వరద ము ంపు బాధితులకు 46వ డివిజన్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం బి ఆర్ ఎస్ ఖమ్మం నగరం అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్ జె సి కృష్ణ మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**వైరా.సూర్యమేజర్ న్యూస్::** విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి మంచి లక్షణాలు అలవడి నట్ల యితే వారు భారత పౌరు లుగా తీర్చిదిద్దబడతారని ఉపా ధ్యాయులు నేర్పేట టువంటి విషయాలు విద్యార్థులు గుర్తుంచుకొని వారి జీవితాలను ఉత్తమంగా తీర్చిదిద్దుకోగలుగుతారని తద్వారా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకొని వస్తారని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించి తల్లి తండ్రి తర్వాత గురువుకి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని ఆ విధంగా ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్, జిఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, నూకల ప్రసాద్, డాక్టర్ కోటయ్య ,ఏపూరి రాజారావు, కొమిరిశెట్టి శ్రీధర్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కట్ల సురేష్ ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలియచేయగా ఉపాధ్యాయులు రాయల నాగేశ్వరరావు, దొడ్డ వరప్రసాద్, బోనాల వెంకటేశ్వర్లు, బండారు సరిత, సుధా సరస్వతి తదితరులు సన్మానం పొందినారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

### – పర్యావరణాన్ని రక్షిద్దాం




**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 6 :** స్థానిక ప్రతిభ విద్యాలయానికి చెందిన ఉపాధ్యాయు నీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి కి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టితో సహజ రంగులతో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని, ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా కల్లూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం లక్కినేని రఘు, లక్కినేని ప్రసాద్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద బాధితులకు వైరా గాంధీ చౌక్ మహిళలు చేయూత



**వైరా.సూర్యమేజర్ న్యూస్::–** వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ కు చెందిన పలువురు మహిళలు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం బియ్యం, ఆయిల్ ప్యాకెట్లు, బట్టలు, నిత్యావసర సరుకులను మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజితకు వరద బాధితులకు పంపిణీ చేయడానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వరదలు ఖమ్మం లోతట్టు ప్రాంతాన్ని ముంచేయడంతో ఎంతోమంది ప్రజలు గూడు చెదిరి తీవ్ర ఇబ్బందులు పడుతూ కుటుంబ సభ్యులతో పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారని, ఆపద సమయంలో సాటి మనుషులను ఆదుకునేందుకు దాతలు మరింత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, ఝాన్సీ, రాధికా, రాణి, పార్వతి, అనురాధ, శ్రీదేవి, లక్ష్మి, ధన, మధులత, వాణి, అరుణ, సుధా, మల్లేశ్వరి, సుజాత, జయశ్రీ, కస్తూరి, నిర్మల, అనుష, విజయలక్ష్మి, దివ్య, జ్ఞానవి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతుల విగ్రహాలు పంపిణీ



**కల్లూరు టౌన్, సూర్య న్యూస్ (సెప్టెంబర్06):** పట్టణ కేంద్రం లో అంబెద్కర్ విగ్రహం వద్ద మండల కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో గణేశ్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయకులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు పంపిణి చేసినారు.శుక్రవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణి కార్యక్రమం లో సత్యం బాబు పాల్గొని మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపు తో మట్టి గణపతి విగ్రహం పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి ప్రమాదం, మానవ మనుగడకు ప్రమాదకరమని పొంచి ఉందని ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, కె.వి.ఆర్, రాజబోయిన శీను,వీరబాబు బైర్ల కాంతారావు,నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, వైకుంఠ శ్రీను, పసుమర్తి శ్రీనివాసరావు, కుంచాల గురవయ్య, సుబ్బారావు పలువురు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ!

## - ప్రభుత్వ అధికారులతో కలిసి పంపిణీ చేసిన స్థానిక నాయకులు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** భారీవర్షాలు వచ్చిన వరద విపత్తుతో నష్టపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిత్యవసర సరుకులను బాధిత కుటుంబాలకు స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ అధికారులు పంపిణీ చేశారు. ఈ మేరకు బియ్యం, ఉల్లిగడ్డలు, పప్పు, ఉప్పు, కారం, వంట నూనె,దుప్పట్లతో కూడిన కిట్లను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో మధిర మండల పరిధిలో ముంపుకు గురైన వివిధ గ్రామాల్లో ఆయా గ్రామ సెక్రెటరీ తో కలిసి ఎంపిడిఓ వెంకటేశ్వర్లు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. మధిర పట్టణంలో తాసిల్దార్ రాంబాబు మున్సిపల్ కమిషనర్ రఫీ అల్లాహ్ పట్టణంలోముంపుకు గురైన ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ, యాదవ బజార్, లడక బజారులలో ముంపు బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లను పంచారు. ప్రభుత్వం నుండే కాకుండా స్థానిక నాయకులైన మల్లాది వాసు మల్లాది ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముంపు ప్రాంతాల్లో ముంపు బాధితుల కు నిత్యవసర సరుకుల కిట్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ఆయా ప్రాంతాల్లోని రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీధుల వెంట బురద ఉండొద్దు..!

## -యుద్ధప్రాతిపదికన శానిటేషన్ పనులు

## -జిల్లా మైనింగ్ ఏడీ సాయినాధ్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** వరదల వలన వచ్చిన బురద ను లేకుండా చేయాలని జిల్లా మైనింగ్ ఏడీ, వరదల ఎఫెక్ట్ గ్రామాల శానిటేషన్ మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్. సాయినాథ్ సిబ్బందిని ఆదేశించారు.మండలం లోని రామచంద్రాపురం, సుర్దేపల్లి,కట్టుకాచారం గ్రామాలలో శుక్రవారం పర్యటించారు.వీధుల వెంట ఉన్న బురద ను తొలిగించేందుకు ప్రత్యేక జెసీబీల ద్వారా ఏర్పాటు చేశారు.పనులు యుద్ధప్రాతిపధికన చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వరదల వలన నష్టపోయిన బాధితులను కలిసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వీధులలో ఉన్న చెత్తచెదారం.బురద ను శర వేగంగా తొలగించాలని సూచించారు.ఈ సందర్భంగా వరదల వలన దెబ్బతిన్న గ్రామాలలో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయిస్తున్నట్టు తెలిపారు.సిబ్బంది నిరంతరం ఆయా గ్రామాల్లో ఉండి పారిశుద్ధ్య పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో.ఎం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి శివ,ఐకెపి ఎపిఎం అశోక రాణి,ఈజీఎస్ ఏపీవో సునీత,ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం....! వరద నీటిలో కొట్టుకుపోయిన రాకాసి తండా

## -కష్టకాలంలో ఆదుకున్న పంచాయతీ కార్యదర్శులు

## -రాకాసి తండా నిర్వాసితులకు వంట సామాగ్రి పంపిణీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు ముప్పుకు గురైన సర్వం కోల్పోయిన రాకాసి తండాలో పారిశుద్ధ్య పనులు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు తోడ్పాటుతో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం, రహదారులపై గుంతలు పూడ్చడం తదితర పనులు చేపడుతున్నారు. రోడ్లు శుభ్రం చేయడంతో పాటు మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంతల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం తదితర పనులు చేపట్టారు.పరిసరాలను పరిశుభ్రంగా చేస్తూ కష్టకాలంలో ఉన్న రకాసి తండాను దగ్గరుండి చూసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి అనూష తో పాటు మండలంలో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులు తమ సొంత ఖర్చులతో రాకాసి తండా ప్రజలకు వంట పాత్రలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీ ఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు అనూష వినోద్ కుమార్ వెంకటరమణ అఖిల్ రాజ్ కుమార్ రమేష్ అంజి కోటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరిన భవనాల కూల్చివేత



**సూర్య ప్రతినిధి ఖమ్మం** ఖమ్మం నగర పరిధిలో శు క్రవారం టౌన్ ప్లానింగ్ అధికారులు వర్షా కాలం వర్షాలు ఎక్కువగా కురుస్తు న్నందున శిథిలావస్థకు చేరిన భవనాలు కూలిపోయే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాలతో వివిధ ప్రాంతాల్లోని పురాతన భవనాలను కూల్చివేశారు. బి కే బజారులో -1 రోటరీ నగర్లో - 3 ఖానాపురంలో - 1 గొల్ల బజారు లో - 1 భవనాలను నగరపాలక సిబ్బంది జెసిపి ల సహాయంతో కూల్చి వేశారు.

# రెబ్బవరంలో ఘనంగా పోషకాహార మాసోత్సవ సంబురాలు



**వైరా టౌన్ సూర్య న్యూస్ సెప్టెంబర్ 06:-** మండల పరిధిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల రెబ్బ వరం అంగన్వాడీ కేంద్రాల్లో శు క్రవారం పోషకాహార మాసో త్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ షేక్ బీజాన్ బి మాట్లాడుతూ, తల్లులకు,పిల్లలకు పౌష్టికాహారం ఎనిమియా,కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి ఆమె అవగాహన కల్పించారు. తక్కువ కేలరీలలో ఎక్కువ పోషకాలు వచ్చే ఆహారం గురించి సూచనలు చేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని,బిడ్డ పుట్టినప్పటి నుండి వేయించాల్సిన టీకాలు సకాలంలో వేయించాలని,ఆరు నెలల పాటు తల్లిపాలతో పాటుగా అనుబంధ పోషకాహారాన్ని అందిస్తూ బిడ్డ ఎదుగుదల బాగా చూసుకోవాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బిడ్డకు రెండేళ్ల నుండే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో టీచర్లు కంచర్ల భాగ్యలక్ష్మి,కె. రోహిణి,కే అన్నపూర్ణ, గర్భిణీలు,బాలింతలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# 300 మట్టి వినాయక ప్రతిమలను అందజేసిన ఏనుగు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 6 :** మండల పరిధి కల్లూరు కృష్ణ బంజర గ్రామపంచాయతీ పరిధిలో గల వీరబ్రహ్మేంద్ర నగర్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మహిళా శాసన సభ్యు రాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయ్ కుమార్ల ప్రధాన అనుచరులు ఏనుగు సత్యంబాబు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కొరకు ఇండ్లలో పూజ చేసుకునే భక్తులకు 300 మట్టి వినాయక ప్రతిమలను క ఏనుగు సత్యంబాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, కె.వి. రావు,పోట్రు సత్యం, వైకుంఠ శ్రీను, వీరబాబు, హనుమా తండ గ్రామపంచాయతీ మాజీ గ్రామ సర్పంచ్ దారావత్ మోహన్ నాయక్, నోటి కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్, బాలశౌరి,షేక్ ఇబ్రహీం, గుమ్మడిదల ప్రవీణ్, షేక్ ఈసుబ్,జిల్లెల్ల కృష్ణారెడ్డి, జానీ, రావుల శీను, పసుపులేటి శీను, తండు రాములు, కుంచాల గురవయ్య, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు,బైర్ల కాంతారావు, భిక్షం, వీరయ్య, రాముడుగు పురుషోత్తం, ఖంభంపాటి పుల్లాచారి, దారావత్ శివాజీ, ఉబ్బన రాంబాబు, దామల దయాకర్, అయిలూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఫైల్ ఫోటో















**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టి, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య, ఆరోగ్య శాఖచే ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 60, మిగతా ప్రాంతాల్లో 805 బృందాలను ఏర్పాటుచేసి, 40 వేల 315 ఇండ్ల సందర్శన చేశామన్నారు. ఇప్పటి వరకు 38 వేల 848 మందికి సేవలు వైద్య అందించినట్లు ఆయన తెలిపారు. 725 జ్వరం కేసులు, 62 డయేరియా, ఇతర సీరియస్ కేసు ఒకటి గుర్తించినట్లు, 9 వేల 590 మందికి మందులు ఇచ్చినట్లు, ఇద్దరిని జిల్లా ప్రధాన ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 18, మిగతా చోట 2 సహాయ పునరావాస కేంద్రాల్లో ముంపు బాధితులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి, వైద్యసేవలు, మందులు అందించామన్నారు. 5 ప్రత్యేక మొబైల్ టీముల ద్వారా ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సత్వర వైద్యసేవలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ద్వారా ప్రదర్శనలతో ప్రజలకు వ్యాధుల పట్ల నియంత్రణ కై అవగాహన కు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి చైతన్యం తెస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రజల సేవకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉండి, అప్రమత్తంగా ఉందని కలెక్టర్ అన్నారు.

# జర్నలిస్టులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేయూత

## -వరద బాధిత జర్నలిస్టులకు నిత్యవసరంల పంపిణీ

## -జర్నలిస్టు కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా, -:ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరోసారి చాటిచెబుతూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరద బాధిత జర్నలిస్టులకు చేయూతను అందించారు. భారీ వరదలకు ఖమ్మం లోని అనేక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టానికి గురిచేశాయి. వరద దాటికి సర్వం కోల్పోయి కట్టుబట్టలే మిగిలిన పరిస్థితుల్లో పలువురు వరద బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శుక్రవారం పలువురు జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా తను ఉన్నానని, గతంలో కూడా అనేక సందర్భాలలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వారికి చేదోడు వాదోడుగా అండగా ఉండాలన్న సంకల్పంతో వరద బాధితులకు ఉడత భక్తిగా తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కె. రామనారాయణ, టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,డబ్ల్యు జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, యూనియన్ నగర అధ్యక్షులు బి. రాఘవ, (ఐజే యు) నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ , జిల్లా నాయకులు అమ్మ ఉపేందర్, రాజు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొ ప్పల రాంబాబు, వెంకటకృష్ణ, సాయి, ఉత్కంఠం శ్రీను, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులకు అందే సహాయ చర్యలను పరిశీలించిన ఎస్బిఎం డైరెక్టర్ సురేష్ బాబు





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ముంపు బాధితులకు సహాయ చర్యలను రాష్ట్ర ఎస్బిఎం డైరెక్టర్ సురేష్ బాబు శుక్రవారం రెండోరోజు పరిశీలించారు. ఎస్బిఎం డైరెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, రాజీవ్ గృహకల్ప కాలని, శ్రీరామ్ నగర్, సాయిప్రభాత్ నగర్, టెంపుల్ సిటీ, జలగం నగర్, పెద్దతాండ, కేబీఆర్ నగర్, ఆర్టీసీ కాలని, బీబీఎం స్కూల్, పోలేపల్లి, సాయిభారతి నగర్ లలో పర్యటించారు. బాధితుల ఇంటింటికి తిరిగి నష్ట వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందిన సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, ఇతరత్రా సహాయం అందినది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# మున్నేరు వరద ప్రాంతాలలోసహాయక చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి

## -జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్

**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 06:**

మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో ఇబ్బందులు గురైన బాధితుల చిట్టచివరి ఇళ్ల వరకు పూర్వస్థితికి చేరే వరకు సహాయక చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కొనసాగుతున్న వరద సహాయ చర్యల పై అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఉన్నత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్నేరు



సహయచర్యలను పరిశీలిస్తున్న రాష్ట్ర ఎస్బిఎం డైరెక్టర్ సురేష్ బాబు, పద్మజారాణి కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ ను కలిసారు. వారు క్షేత్రస్థాయిలో



పరిశీలించిన ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద ముంపు బాధితులకు స్వాంతన కలిగించేందుకు అన్నివిధాల సహయక చర్యలు చేస్తున్నామన్మారు. ఎవ్వరూ అధైర్య పడొద్దని ఇంటింటికి తిరిగి వరద ప్రభావం, ఇండ్ల పరిస్థితిని, నష్టం అంచనాను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నమని తెలిపారు.

# తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** తక్కువ సాగు భూమిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను మహిళా రైతులను సాగు చేసే విధంగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా శక్తిలో పాడి గేదెలు, చేపల పెంపకంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన ఆక్వా మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ కొరమేను చేపల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా రైతులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,మిల్క్ యూనిట్లు, పెరటికోళ్ల పెంపకం, చేపల పెంపకం, పుట్టగొడుగుల నిర్వహణ వంటి వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం వాటి విషయంలో మహిళలను మరింతగా ప్రోత్సహిస్తుందని, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలన్నారు. మహిళా రైతులు తక్కువ సాగు భూమిలో తక్కువ పెట్టుబడులతో మునగ, అజోల్ల, వెదురు,ఆక్వాసిస్టం, తేనె, బాతుల పెంపకం వంటివి చేపట్టి అధిక ఆదాయాన్ని పొందాలని అన్నారు. జిల్లాలో రైతులను వ్యవసాయ పరంగా ప్రోత్సహించేందుకు సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. మహిళారైతులు కూడా వ్యవసాయ సాగులో సరికొత్తగా ఆలోచన చేయాలని చెప్పారు. పంటలకు విపరీతమైన పెట్టుబడులు పెట్టి నష్టపోయే బదులు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, నాబార్డు, వ్యవసాయ శాఖ, ఆర్టికల్చర్ అధికారులతో పాటు,సెర్ప్ డిపిఎంలు, మండల సమైక్య అధ్యక్షురాళ్లు, మహిళా రైతులు పాల్గొన్నారు.



# వరద ముంపు బాధితులకు ఒక నెల వేతనం చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేసిన జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** వరద ముంపు బాధితులకు సహాయార్థం తన ఒక నెల వేతనాన్ని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అందజేశారు. ఒక నెల వేతనానికి సంబంధించి చెక్కును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి శుక్రవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి అందజేశారు. వరద బాధితులకు జిల్లా అటవీ అధికారి అందిస్తున్న సహాయానికి కలెక్టర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ వున్నారు.

# పేకాట స్థావరంపై ఎస్సై రాణా ప్రతాప్ దాడి

### ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్, రూ.6700/- లు స్వాధీనం

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలకేంద్రం శివారు పేకాట స్థావరంపై ఎస్సై రాణాప్రతాప్ తమ సిబ్బందితో కలిసి దాడిచేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అధీనంలోకి తీసుకున్నారు. ఎస్సై రాణాప్రతాప్ ఘటన వివరాలను వెల్లడించారు. జూలూరుపాడు గ్రామ శివారున పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశామని తెలిపారు. ఆ సమయంలో వెంగన్నపాలెం గ్రామానికి చెందిన 5 గురు వ్యక్తులు పేకాట ఆడుతూండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇద్దరు సాక్షుల సమక్షంలో వారిని విచారించగా వారి పేర్లను వెల్లడించారన్నారు. పట్టుబడినవారిలో చల్లగుండ్ల సతీష్, షేక్ చాంద్‌పాషా, జాలరి అవినాష్, నీలాల ప్రదీప్, సిరంశెట్టి నగేష్ ఉన్నారని వారి వద్ద నుంచి రూ.6700/–లు, 106 పేకముక్కలను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు. మండల ప్రజలు తమ పరిసరాల్లో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్ల సమాచారం పోలీసులకు ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజంతో సమాజానికి మేలు

### భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

### ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** విలువలతో కూడిన జర్నలిజంతో సమాజానికి మేలు జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణపరిధిలోని శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జర్నలిస్టు డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిజం స్వతంత్రముగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలుస్తుందని, పాత్రికేయులు తమ వృత్తికి వన్నెతెచ్చేవారిగా ఉండాలని, సమాజాభివృద్ధికి జర్నలిస్ట్‌లు చేసే కృషిని ఆయన కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికిమధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తూ ప్రజలకు జర్నలిస్టులు కండ్లు, చెవుల వంటి వారిని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్టు వృత్తి నైతిక విలువలతో కూడిందని వార్త సేకరణలో వారు ముందుండి గ్రామాల్లో పేరు క పోయి ఉన్న పలు సమస్యలను వెలుగు లోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తారని, ప్రజాస్వామ్య దేశంలో జర్నలిస్టులు అన్ని రంగాల్లో కీలకముగా వ్యవహరిస్తారని ఆయన కొనియాడారు. మీడియా సంస్థలు వాస్తవాలు చెప్పడం తమబాధ్యతగా భావించాలని, నిజాయితీని పాటించాలని హితవు పలికారు. తరుచూవ్యాపార ప్రయోజనాల వల్ల స్వతంత్ర జర్నలిజం స్ఫూర్తి దెబ్బతింటుందని, దానిఫలితంగా ప్రజాస్వామ్యానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.వార్తల సేకరణకు పొద్దున్నే పడక మీదనుండి లేచి ఎంతో శ్రమిస్తారన్నారు. జర్నలిజం వృత్తి లో అంకితభావంతో పాత్రికేయులు పనిచేయాలని, శరీరానికి వ్యాయమం ఎంత ముఖ్యమో మెదడుకు అధ్యయనం అంత ముఖ్యమని స్పష్టం చేశారు.. అనంతరం, భద్రాచలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను చాలుతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంతో పాటు వారి హక్కులు సాధనకు కృషి చేస్తామని ప్రతి జర్నలిస్టు తమ వృత్తిలో అంకిత భావంతో పనిచేయాలని వారు సూచించారు.



అన్యాయాన్ని ప్రశ్నించే శక్తి జర్నలిస్టుకే ఉందని, జర్నలిజం అంటే సెన్సేషనల్ లిజంకాదని, జర్నలిజం అంటే బాధ్యతయుతమైన వృత్తి అని కొనియాడారు. మీడియా రంగం కీలకంగా మారిందని విలువలతో కూడిన జర్నలిజంతో సమాజానికి మేలు జరుగుతుందని ప్రస్తుత పరిస్థితులకు అనుకూలంగా నాణ్యమైన విశ్వసనీయ సమాచారాన్ని ప్రజలకు అందించడంలో ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని సూచించారు. సమాచార విజ్ఞానాన్ని తెలుసుకొని మెరుగైన సమాజం కొరకు కృషి చేయాలని మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షిస్తూ విలువలు కలిగిన జర్నలిజంతో సమాజం మనుగడ సాధిస్తుందని అన్నారు. మెరుగైన సమాజం కోసం పాత్రికేయులునిత్యం కృషి చేయాలని వారు కోరారు.

# మట్టి గణపతి ప్రతిమలు పంపిణి

### మున్సిపల్ అధికారులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలతో వినాయకచవితి పండుగ జరుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్ స్వామిలు పిలుపునిచ్చారు. ఈ నెల 6,7 తేదీలలో పర్యావరణ కాలుష్య నివారణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలు పంచేందుకు కొత్తగూడెం మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని మున్సిపల్ కార్యాలయంలో, పోస్టాఫీస్ సెంటర్, రైల్వేస్టేషన్ సెంటర్, రైతుబజార్ సెంటర్, గణేష్‌బస్తి ముజీబ్ పాన్‌షాప్ సెంటర్, రామవరం చిన్న హాస్పిటల్స్ సెంటర్‌లలో మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా అందిస్తున్నారు. అందులో భాగంగా 6వ వార్డు రామవరం పాత పోస్టాఫీస్‌లో, సింగరేణి మెయిన్ హాస్పిటల్ సెంటర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్ స్వామి, వైస్ చైర్మన్ దామోదర్‌లు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మువ్వా విజయబాబు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎంఎల్ఏ జారే





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండలకేంద్రం లోని మందలపల్లి రహదారిలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సంస్థల చైర్మన్ మువ్వా విజయబాబు పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్, సాయల నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని మువ్వా శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిరహించారు. ఈ క్రమంలోనే అయ్యప్ప స్వామి దేవాలయంలో సుమారు 1200 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద మువ్వా అభిమానుల ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి వారి అభిమాననాయకుడు మువ్వా విజయబాబు కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

**-బాధితులకు అండగా ఉంటామని హామీ, -నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)

మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగితెలుసుకున్నారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాభి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా వి హనుమంతరావు మాట్లాడుతూ.... అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంతవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మం కు బయల్దేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు సెరవేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్ష లు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల కష్టాలను చేశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ



అధైర్య పడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు, ఖమ్మం, మధిర మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయుల్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిస్థులను తెలుసుకు ంటున్నారని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని 600 కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి హ్యూహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజక వర్గంలో పెద్దతండ, నాయుడు పేట, సారథి నగర్, బొక్కల గడ్డ, మోతే నగర్, ప్రకాష్ నగర్, ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు భాదితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి.హెచ్ రబ్బాని,జిల్లా ఐ ఎన్ టి యు సి సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మతిన్,మహమూద్, ముక్రమ్, వాసీం, నూకారపు వేంకటేశ్వర్లు, పాషా, ఖైజర్, జ్యోష్న,వై.శ్రీశైలం, వీరయ్య గౌడ్, రజి, బడేమియా తదితర నాయకులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**-చేసిన 57వ డివిజన్ కార్పొరేటర్ ఎండి రఫీదా ముస్తఫా**



ఖమ్మం సూర్య,మేజర్ న్యూస్):

మున్నేరు వరద బాధితులకు తన వంతు కర్తవ్యం గా 57వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి రఫీదా ముస్తఫా నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలతో ఖమ్మం నగరంలో పలు ప్రాంతాలు అష్టదిగ్బంధనంలో ముంపుకు గురై అనేక ఆస్తి ప్రాణనష్టం సంబంధించిందని ఆవేదన వ్యక్తం చేశారు కూడు గూడు లేక జనాలు అల్లాడుతున్నారని కట్టు బట్టలతో ఆకలితో అలమటిస్తున్న వరద బాధితులకు తమ వంతు సహాయంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వరద ముంపు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు

## ఖమ్మం వరద బాధితులకు వైరా గాంధీ చౌక్ మహిళలు చేయూత

**- బియ్యం 'ఆయిల్ ప్యాకెట్లు' బట్టలు నిత్యవసర సరుకులు పంపిణీ**



సూర్య మేజర్ న్యూస్:-

వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ లోని పలువురు మహిళలు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం బియ్యం ఆయిల్ ప్యాకెట్లు ,బట్టలు పలు నిత్యవసరం సరుకులు ఖమ్మం వరద బాధితులకు పంపించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వరదలు ఖమ్మం లోతట్టు ప్రాంతాన్ని ముంచేయడంతో ఎంతోమంది గూడు చెదిరి తీవ్ర ఇబ్బందులు పడుతూ కుటుంబ సభ్యులతో పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారని అలాంటి వారిని ఆదుకునేందుకు దాతలు మరింత ముందుకు వచ్చి వారిని అదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, ఝాన్సీ, రాధికా ,రాణి ,పార్వతి ,అనురాధ, శ్రీదేవి ,లక్ష్మి ,ధన ,మధులత ,వాణి ,అరుణ, సుధా ,మల్లేశ్వరి ,సుజాత,జయశ్రీ ,కస్తూరి ,నిర్మల, అనుష, విజయలక్ష్మి,,దివ్య, జ్ఞానవి తదితరులు పాల్గొని వరద బాధితులకు చేయూతను అందించారు.

## మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్.బి.ఐ మొబైల్ బ్యాంకింగ్ సేవలు..






ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-

ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాం తాలలో ప్రజలకు, విని యోగదారులకు ఇబ్బం దులు తలెత్తకుండా ఉండాలని ముఖ్య ఉద్దేశంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్.బి.ఐ సంచార ఏ.టి.ఎం బ్యాంకింగ్ సేవలను శుక్రవారం ప్రారంభించింది. హైదరాబాద్ సర్కిల్ సి.జి.ఎం రాజేష్ కుమార్ మొబైల్ ఏ.టి.ఎం బ్యాంకింగ్ సేవలను వర్చువల్ గా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజల అవసరాలను ప్రత్యేకంగా గుర్తించి మొబైల్ ఏ.టి.ఎం బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఖమ్మం రీజినల్ మేనేజర్ జి.లింగస్వామి, పాల్గొని మాట్లాడుతూ ఒకవైపు ప్రకృతి వైపరీత్యం,మరోవైపు వరదలతో ఇబ్బందులు పడుతున్న వారికి, వినియోగదారులకు తమ నగదును డ్రా చేసుకోవాలంటే కొంతదూరం వరకు వెళ్లకుండానే, వ్యయ ప్రయాసలు లేకుండా వారు ఉన్న ప్రాంతంలోనే అక్కడ అందు బాటులో ఈ సంచార మొబైల్ బ్యాంకింగ్ సేవలు ఉండడంతో వారికి శ్రమ , సమయం కలిసొస్తుందని పేర్కొన్నారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ బ్యాంకింగ్ సేవలలో ప్రథమ స్థానంలో ఉందని, వినియోగదారుల మన్ననలు పొందుతూ ముందుకు సాగుదామని, అదేవిధంగా వరద ప్రభావిత ప్రాంతాలలో నష్టపోయిన వరద బాధితులకు తమ బ్యాంకు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో వారిని ఆదుకున్న అంశాలను కూడా ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

## వరద బాధితులకు భోజనం పంపిణీ



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-

ఖమ్మం నగరంలోని మంచి కంటి నగర్ లో వరద బాధితుల సహాయార్థం బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్య లో శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు అన్నదానం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరాశ్రయులుగా మిగిలిన వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.వరద వచ్చి ఐదు రోజులైనా వారి ఇంట్లో ఇప్పటికి పొయ్యి వేలగలేదు.వరద బాధితులకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు వచ్చి, బాధితులకు సహాయాన్ని అందజేస్తే బాగుంటోందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుక్కల ప్రవలిక, పి.వేణు, కె.సైదులు,పి.వీరస్వామి, కె.కాశయ్య, జి.చుక్కయ్య, సీతారాములు, కోటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మువ్వా జన్మదిన వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో మువ్వా అభిమానులు మువ్వా పుట్టినరోజు వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెనుబల్లి వ్యవసాయ సహకార సొసైటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాలయ సిబ్బంది మువ్వా అభిమానులు కేకును కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కిలాల మోహన్రావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, వంగ దామోదర్, పిల్లి నవజీవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరదకు గురైన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక చేయూత



ఖమ్మం (సూర్య బ్యూరో)

ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నయాబజార్ నందు చదువుతున్న విద్యార్థులు మున్నేరు పరివాహ ప్రాంతంలో నివసిస్తూ ఉండడం వల్ల ఇటీవల వచ్చిన వరదలకు సర్వం కోల్పోవడం జరిగింది ఈ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా మరియు పాఠశాల సిబ్బంది పిల్లలకు వారి కుటుంబాలకు దుప్పట్లు బట్టలు నిత్యవసరాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ ,రామారావు, టి.శివన్నారాయణ, అలవాల నాగేశ్వరరావు,రాఘవయ్య ,డాన్ బాస్కో,రామకృష్ణ,సీతారామారావు, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు, విద్యార్థులకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని వారికి కావలసిన పుస్తకాలు,స్కూల్ బ్యాగులను కూడా అందిస్తామని రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరావు తెలియజేశారు.

## వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న కాకతీయ షుగర్స్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు

### - వినాయక మట్టి ప్రతిమల పంపిణీ



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 6 :

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కల్లూరులో శుక్రవారం పలువురు భక్తులకు ఉచితంగా వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు .స్థానిక మెయిన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాకతీయ షుగర్స్ వైస్ చైర్మన్ చల్లగుండ్ల నాగేశ్వరరావు ప్లాంట్ ఇంజనీర్ కొడాలి రఘునాథ బాబుల చేతుల మీదుగా వాటిని అందజేశారు .కాకతీయ యాజమాన్యం వారు పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా తలపెట్టిన ఈ వినాయక మట్టి ప్రతిమలను 1000 వరకు తయారు చేయించి భక్తులకు వారు స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కొప్పురావూరి ఆంజనేయులు ,ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు ,భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించండి.... పర్యావరణాన్ని కాపాడండి

### - తహసీల్దార్ ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్

### - మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసిన లక్ష్య స్కూల్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మట్టి గణపతి విగ్రహాలతో పూజించి నవరాత్రి వేడుకలను నిర్వహించి పర్యావరణాన్ని కాపడాలని, కాలుష్యాన్ని నివారించాలని వియ్యం బంజర్ ఎస్సై కె. వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరంలాగానే వీఎం బంజర్ రింగ్ సెంటర్ లో లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన వినాయకుని మట్టి విగ్రహాలను స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ భక్తులకు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ గంట ప్రతాప్, ఎస్ఐ కే. వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మట్టి గణేష్ ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ... వినాయక చవితి పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపట్ల అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక ప్రతిమలతో పూజలు చేసుకోవాలని అన్నారు. ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్న లక్ష్య స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. మట్టి గణపతులతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకొని కాలుష్యాన్ని నివారించాలని అన్నారు.





పెనుబల్లి మండల ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంటి శ్రీను, మిట్టపల్లి నరేందర్, బెజవాడ చంటి, లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ప్రతిమతో ఉపాధ్యాయుడు సుధాకర్

### - వినాయక మట్టి విగ్రహాలపై ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు

### - మట్టి వినాయకుడిని పూజిద్దాం

### - పర్యావరణాన్ని కాపాడుదాం

### - ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి ముమ్మర ప్రచారం

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 6 :

మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన చెన్నూరు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం అంటూ, భక్తులకు అవగాహన కల్పిస్తూ, శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని తనతో పాటుగా ఉపాధ్యాయులు





విద్యార్థులు ప్లెకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. మట్టి విగ్రహాలను వాడాలని సుధాకర్ పిలుపునిస్తూ ,తాను కూడా స్వయంగా శ్రమించి వినాయక మట్టి ప్రతిమలను తయారు చేశానని ,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలు ఆకర్షణీయంగా అందంగా కనపడుతాయి కానీ, పర్యావరణానికి చాలా హాని కలిగిస్తాయన్నారు. ఈ విగ్రహాలకు వాడే రంగులో ఆర్సిని సిస్టం వంటి ఎంతో హానికరమైన రసాయనాలు కలుస్తాయని వీటిని నీటిలో నిమజ్జనం చేయటంతో ఆ నీరు కలుషితం అవుతాయని సుధాకర్ వివరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సీతారాం పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జి సునీత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం,మామునూరు, ఇనగాలి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం




ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని జమలాపురం, మామునూరు, ఇనగాలి, గ్రామాలలో శుక్రవారం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్.కుమారి,డాక్టర్.వెంకట యామిని,డాక్టర్.రూప శ్రావణి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం ,జలుబు ,దగ్గు ఒళ్ళు నొప్పులు వ్యాధులతో బాధబడుతున్న వారిని పరీక్షించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాల సీజన్ లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని,ఇంటి ఆవరణ చుట్టూ నీరు నిల్వ లేకుండా దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలిఅన్నారు. వైరల్ జ్వరాలు ప్రబలుతున్న కారణంగా అనుమానం ఉన్నవాళ్లు రక్త పరీక్షలు చేయించుకొని మందులు క్రమం తప్పకుండా వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వేణు గోపాల్,హెల్త్ అసిస్టెంట్ శాయి రెడ్డి,పంచాయతీ కార్యదర్శి లు వి.సురేష్, రావిరాల విజయలక్ష్మి, చల్ల రాజ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన పై వాహనాల రాకపోకలు నిలిపివేత

### -భారీ వాహనాలు కరుణగిరి మున్నేరు వంతెన పై నుండి రాకపోకలు కొనసాగించాలి

సూర్య ప్రతినిధి ఖమ్మం



ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన మరమ్మత్తులు నేపథ్యంలో వాహనాల రాకపోకలు నిలిపివేసినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు శుక్రవారం తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షం/ వరద ప్రవాహంతో ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బేరింగ్ పై నుంచి పక్కకు జరిగింది, మరమ్మత్తుల నిమిత్తం వంతెనకు ఇరువైపులా గోడ నిర్మాణం చేపట్టిన ఆర్&బి అధికారులు వాహనాల రాకపోకలను నిలిపివేశారని వారి సూచనల మేరకు నగరంలో ట్రాఫిక్ మళ్లించినట్లు తెలిపారు. అదేవిధంగా నగరంలోని కాల్వొడ్డు మున్నేరు వంతెనపై భారీ వాహనాలకు అనుమతి లేదని, భారీ వాహనాలు మొత్తం కూడా రాపర్తి నగర్ ,కరుణగిరి వంతెన పై నుండి రాకపోకలు కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ మళ్ళింపుకు ప్రజలు సహకారించాలని విజ్ఞప్తి చేశారు.



## పిల్లల దాతృత్వం అభినందించిన మంత్రి తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

మున్నేరు వరదలు ఖమ్మం లోని అనేక ప్రాంతాల్లోని ప్రజానీకాన్ని అతలా కుతలం చేశాయి. ఈ సంఘటన పిల్లలను కలచి వేసింది. తమ తల్లిదండ్రులు తమకు దాచుకోవాలని ఇచ్చిన డబ్బులను వరద వంపు బాధితుల వారికి అందించాలని నిర్ణయించారు ఇదే విషయాన్ని తల్లిదండ్రులకు తాతలకు తెలియజేయడంతో వీరి నిర్ణయాన్ని స్వాగతించారు. వీరంతా నగరంలోని పలువురి ప్రముఖుల ఇళ్లకు చెందిన పిల్లలు కావడం గమనర్హం. .. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ మనవడు మనవరాలు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మనవడు మనవరాలు అందరూ కలిసి వారి యొక్క వారి తల్లిదండ్రులు దాచుకోమని ఇచ్చిన డబ్బులు 23,000/- వరద బాధితుల సహాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అందచేయగా. ఆయన పిల్లలను అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు వారికి అభినందనలు తెలిపారు.

## ముమ్మరంగా మరమ్మత్తు పనులు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రాష్ట్రంలో కురిసిన కుండపోత వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. వరద తీవ్రతకు పలుచోట్ల రోడ్లు దెబ్బతినగా, అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో నీట మునిగిన ప్రాంతాలు సహా దెబ్బతిన్న రోడ్లను రాకాసితండా తో పాటు బంధంపల్లి, మరియు మండలంలోని ఇతర గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య చర్యలు, క్లోరినేషన్, సైడు కాలువల పునరుద్ధరణ, రోడ్లు శుభ్రపరచుట రోడ్ల పైన పడిన భారీ వృక్షాలు తొలగింపు, కూలిపోయిన గోడలు తొలగించడం వంటి పనులని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్ గారు, ఎం పి వో సూర్యనారాయణ గారు, తహసీల్దార్ రామకృష్ణ గారు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## నూతన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి అభినందిస్తున్న కాంగ్రెస్ పార్టీ

### -యువ నాయకులు తోటకూర రామకృష్ణ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 6 :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ కుమార్ల ప్రధాన అనుచరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోటకూర రామకృష్ణ నేరుగా టి పీసీసీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన ఏం ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్ ను శుక్రవారం హైదరాబాదులో కలుసుకుని శాలువాతో సత్కరించి అభినందించారు .ఈ సందర్భంగా కల్లూరు ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి, ప్రభాకర చౌదరీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భూక్య శివకుమార్ నాయక్ ,మట్టా రామకృష్ణలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర టి పీ సీ సీ నూతన అధ్యక్షుడిగా బీసీ తురాబ్ అలీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి అవకాశం కల్పించడం పట్ల వారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే ,సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా విస్తరిస్తుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ముఖేష్ కుమార్ గౌడు కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## యువ శాస్త్రవేత్త అశ్విని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఈటెల

### -కుటుంబానికి రావల్సిన ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తాం ..ఎంపీ రాజేందర్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్6)మండలం గంగారంతండాకు చెందిన వ్యవసాయశాస్త్రవేత డాక్టర్ నూనావత్ అశ్విని,నూనావత్ మోతీలాల్ కుటుంబాన్ని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ శుక్రవారం పరామరిృంచారు. సింగరేణి మండల బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంల, అశ్విని, మోతీలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించి మౌనం పాటించారు.జాతీయ గిరిజన కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సెన్ నాయక్ తో కలిసి అశ్విని తల్లి నూనావత్ నేజి,సోదరుడు అశోక్ ను ఈటెల రాజేందర్ కలిసి సానుభూతిని తెలిపారు.ఈసందర్బంగా రాయపూర్ ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ సెంటర్‌లో శాస్త్రవేతగా పని చేస్తూ మృతి చెందటంతో ఆమెకు రావల్సిన బెనిపిట్స్‌ను కుటుంబ సభ్యులకు అందేలా చూడాలని కుటుంబ సభ్యులు ఎంపీని కోరారు.అశ్విని మృతితో ఐసీఏఆర్‌సీ నుండి రావల్సిన బెనిఫిట్స్ అందేలా చూస్తానన్నారు.ఎంపీ వెంట మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్,మాజీ ఎమ్మెల్యే మారునేని ధర్మారావు,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు వైపీ రావు, ధర్మారు వెంకన్న,తురక నరసింహ, ఆర్‌టీఐ మాజీ కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్, (కారేపల్లి)సింగరేణి మండల బీజేపీ అధ్యక్షుడు నాయకుడు మేకల మల్లేష్, కల్తి రాంప్రసాద్, భూక్యా సుజాత, ఈసాల రాంబాబు, భూక్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.30 లక్షలకు ఫలికిన కారేపల్లి సంత వేలం..

### -దక్కించుకున్న మాజీ సర్పంచ్ స్రవంతి





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్6)మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంత వేలం పాటను దేవదాయధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.సంత వేలంపాటను రూ.4లక్షల నుండి ప్రారంభమై రూ.5.30 లక్షలకు వరకు చేరిందన్నారు. పోటాపోటీగా జరిగిన వేలం పాటలో మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి దక్కించుకున్నారు.దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ వీరస్వామి, ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య సమక్షంలో సంతలో పశువులు, గొర్రెలు,మేకలు అమ్మకాలు,దుకాణాల ఏర్పాటుకు రుసుం వసూలు వంటివిచేయటానికి బహిరంగా వేలంను నిర్వహించారు. ఇప్పటి వరకు ఎండోమెంట్ అధ్వర్యంలోనే సంత నిర్వాహణ సాగింది.ఈసారి వేలం పాటను నిర్వహిచారు.వేలంపాటలో ఏషియన్ పెయింట్స్ కృష్ణ, అశోక్‌బూబ్, గుడెల్లి శ్రీనివాసరావు లు పాటను పాడారు. ఈకార్యక్రమంలో దేవదాయశాఖ ఉద్యోగుల రాందాస్,నరసింహారావు, మూడు మోహన్, గోపాలరావు,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రాని రైతుల జాబితా సిద్ధం చేయాలి..

### -రూ.2 లక్షల రుణమాఫీ చరిత్రాత్మక పథకం - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్6)రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రుణమాఫీ పథకం వర్తించని రైతుల జాబితాను అధికారులు సిద్ధం చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అధికారులకు సూచించారు.శుక్రవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను 87 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ పథకం చరిత్రాత్మకమైనదన్నారు. ప్రతి రైతుకుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీని ప్రభుత్వం చేయనుందాన్నరు.ఖమ్మం జిల్లాను భారీ వర్షాలు మునుపెన్నడు నష్టాన్ని కల్గించాయన్నారు.వర్షా బాధితులను ఆదుకోవటానికి సీఎం జిల్లాను సందర్శించి అంచనా వేశారన్నారు. దానికి అనుగుణంగా పరిహారం అందనుందని తెలిపారు. ప్రజలను ఆరోగ్యపరంగా ఆదుకోవటానికి సీఎం రిలీఫ్ ఫండ్ ను అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ లో ఎలాంటి వర్గాలు లేవని అందరూ ఐక్యతతోనే ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవటం ద్వారా పార్టీకి,ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కార్యకర్తలను కోరారు. అనంతరం కారేపల్లి నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మాజీ ఎంపీపీ బానోతు దేవ్లానాయక్,పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు శ్రీనునాయక్,ఎండి.యాకూబ్ అలీ,మేదరి వీర ప్రతాప్ (టోనీ),ఆదెర్ల స్రవంతి, ధారావత్ బద్రు నాయక్,గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికై నిస్వార్ధ పోరాటం





**- గుర్తింపు సంఘం ధృవీకరణపత్రం సాధించలేని ఎఐటియుసి, ఐఎన్‌టియుసిలు**

**- ఆ రెండు సంఘాల నిర్లక్ష్యంతో కార్మికుల హక్కులు సాధించలేవు**

**- సిఎంపిఎఫ్‌లో అవినీతిపై సిబిఐచే విచారణ జరిపించాలి**

**- ఎబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవనాయక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -

కార్మికుల సమస్యల పరిష్కారానికై నిస్వార్ధంగా పోరాటం చేసేది బిఎంఎస్ మాత్రమేనని ఎబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవ నాయక్ పేర్కొన్నారు. శుర్రకవారం కార్పోరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్‌లో కార్పోరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జివి.కృష్ణారెడ్డి, కార్యదర్శి ఊట్ల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఎన్నికలు జరిగి 9 నెలలు గడుస్తున్న గుర్తింపు పత్రం సాదించని యూనియన్లు హక్కులు ఎలా సాదించగలవని ఆరోపించారు. కోల్ ఇండియాలోని అన్ని అనుబంధ కంపెనీలలో మాదిరిగా సింగరేణిలో కూడా యూనియన్ సభ్యత్వ ధృవీకరణ నమోదు పద్దతి, చెక్ ఆఫ్ సిస్టమ్, ఐఆర్ వ్యవస్థ ఉండాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పిఎల్ఆర్ బోనస్ చెల్లించాలని, సిఎంపిఎఫ్‌లో పెట్టుబడిలో జరిగిన అవినీతి, మోసంపై సిబిఐ దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎబికెఎంఎస్-బిఎంఎస్ అధ్యర్యంలో కార్మికుల జాగరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోల్ ఇండియా, సింగరేణి కంపెనీలలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, 8 గంటల డ్యూటీ బయో మెట్రిక్ హాజరు, జీతం, అలవెన్సులు, భద్రత, సంక్షేమం, సామాజిక భద్రత, పిఎల్ బోనస్ మొదలైనవాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు బి.రాంసింగ్, కార్పొరేట్ కార్యదర్శి ఊట్ల గణేష్, కార్పొరేట్, కొత్తగూడెం ఇంచార్జీ సంగెం చందర్, శ్రీనివాస్, వీరయ్య, వీర కుమార్, అల్లి ప్రకాష్ రావు, కె.రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ మరణం ప్రజా ఉద్యామాలకు తీరని లోటు

**- ఆయన మృతికి పార్టీ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం**

**- ఆర్ఎస్ ఆశయం సాధన కోసం కృషి చేద్దాం**

**-అన్నవరపు కనకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) -



సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) (97) మృతి పట్ల సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. పార్టీ జిల్లా కార్యాలయం మంచికంటి భవన్ లో జరిగిన సంతాప కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు నేతగా ఎదగడానికి, నిర్బంధకాలంలోనూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆర్ఎస్ ధైర్యంగా నిలిచారన్నారు. 1947లో ఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా చేరారనీ, విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పుడే నిర్బంధాన్ని ఎదురొడ్డి నిలబడటం ఆయనకు అలవాటైందనీ, దోపిడీ,పీడన,అణచివేతలు, అసమానతలపై విరామమెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. 25 ఏళ్ల వయస్సులోనే చించినాడ గ్రామ సర్పంచిగా ఆర్ఎస్ ఎన్నిక అయ్యారనీ, నాటి నుంచి 1965 వరకూ ఆ గ్రామ సర్పంచిగా పని చేశారనీ, గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దారనీ, గ్రామాన్ని స్వయంగా ఆదాయ వనరులు పెంచుకోవడానికి వీలుగా పలు కార్యక్రమాలు చేపట్టి గ్రామస్తుల మన్ననలు పొందారన్నారు. జీవితాంతం కమ్యూనిస్ట్ విలువలతో జీవించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, కారం పుల్లయ్య, కె.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, ఎస్ కే నబీ, వీర్ల రమేష్, దొడ్డా రవి, దొడ్డా లక్ష్మీనారాయణ, ఎం.చంద్రయ్య, చిరంజీవి, ఎం.రాంబాబు, యలమంచిలి వంశీ, భూక్యా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

---

# సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-

వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదురుగా మట్టి వినాయక ప్రతిమలను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ డైరక్టర్ కత్తుల తరుణ్, సింగరేణి డైరెక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్ పా) ఎన్.వి.కే. శ్రీనివాస్ ఉచితముగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కత్తుల తరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచడానికి మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని పేర్కొన్నారు. సత్యనారాయణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక భాధ్యతగా పాటించాలన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, జల కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని తెలిపారు. మనోహర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ లో ముందు వరుస లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ విభాగ అధికారులు, సిబ్బంధి, సింగరేణి మహిళా కళాశాల విద్యార్థులు, పట్టణ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి ప్రతిమలను పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న కోనేరు**





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) -

కొత్తగూడెం మున్సిపాలిటీ వినాయక చవితి సందర్భంగా పర్యావరణ సహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) కోరారు. శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, రావి రాంబాబు, 22వ వార్డు కౌన్సిలర్ మసూద్, వార్డ్ కౌన్సిలర్ బండారు రుక్మాధర్, మాద శ్రీరాములు, బండి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# బడి మానేసిన విద్యార్థులకు హెచ్ ఎం జగన్ విద్యాదానం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-

పాఠశాలల్లో చదివి మానేసి పనులకు వెళ్తున్న ముగ్గురు బాలికలకు బోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, టేకులపల్లి మండల నోడల్ ఆఫీసర్ అజ్మీర జగన్ నాయక్ విద్యా దానం చేశారు. టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన ఈసం రక్షణ, గలిగ శృతిహాసిని, చింత వర్షిణిలు జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చదివారు. ఈ సంవత్సరం పాఠశాలకు వెళ్లకుండా పనులకు వెళ్లడం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జగన్ తన పాఠశాల సిబ్బంది తో కలిసి బాలికల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు , బాలికలకు కౌన్సిలింగ్ చేసి వారికీ విద్య ప్రాముఖ్యత గురించి తెలియజేసి బోడు ఉన్నత పాఠశాలలో ముగ్గురినీ ఎనిమిదో తరగతిలో చేర్పించారు. ఈ మేరకు శుక్రవారం ఆ ముగ్గురు బాలికలకు నోట్ పుస్తకాలు , పాఠ్య పుస్తకాలూ అందజేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-

త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్ర భవనాలను మండల ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని గుండెపుడి, అనంతారం, గాంధీ నగర్, శంభునిగూడెం, కాకర్ల, గురవాగుతండా, మాచినేనీపేట, లోపల మాచినేనిపేట గ్రామాల్లో పర్యటించారు. గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు వినియోగించిన భావనలు, వాటిల్లోని మౌలిక సదుపాయాలు కరెంట్ సరఫరా, ఫ్యాన్, నీరు, భద్రతకు సంభందించిన పలు అంశాలను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కాలువల్లో డ్రైనేజీల్లో బ్లీచింగ్ శానిటేషన్ పనులను ముమ్మరం చేయాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ తులసిరామ్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లించాలి

## -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–

ఇటీవల భారీ వర్షాల వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పంటలు నష్టపోవడం జరిగింది నష్టపోయిన రైతాంగానికి వెంటనే పరిహారం చెల్లించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వర్షాల వలన ఈదురుగాల వలన నష్టపోయిన రైతుల పంటలకు ప్రభుత్వము నష్ట పరిహారం కింద ఆదుకోవాలని అయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వచ్చిన అధిక వర్షాల వలన మొక్కజొన్న, వరి, పత్తి ,మిర్చి పంటలు కొట్టుకుపోయాయని పత్తి పంటలు గాలులకు కిందపడి కాయలు మొత్తం మునిగిపోయాయని పత్తి చేలల్లో నీళ్లు నిలువ చేరి పూర్తిగా నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. తక్షణమే రెవెన్యూ వ్యవసాయ శాఖ జాయింట్ సర్వే నిర్వహించి జిల్లాలో ఇప్పటివరకు నష్టపోయిన పంటల వివరాలు సేకరించి నష్టపోయిన ప్రతి రైతుకు ఆహార పంటలకు ఎకరానికి రూ 25 వేలు, వాణిజ్య పంటలకు ఎకరానికి రూ 50వేలు, చనిపోయిన మనుషులకి రూ 25 లక్షలు,పశు




వులు చనిపోతే ఒక్కో పశువుకు రూ 1లక్ష, గొర్రెలు మేకలు చనిపోతే రూ 10వేలు నష్టపరిహారంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం కాలువలు తెగిపోయి పంటచేలాలో మట్టి ఇసుక మేటలు పెట్టాయని వాటిని తొలగించడానికి కూడా ఎకరాకు రూ 50వేలు పరిహారం ఇవ్వాలన్నారు. కాలువలను యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కున్సాత్ ధర్నా, దొడ్డ లక్ష్మీనారాయణ, కొండబోయిన వెంకటేశ్వర్లు, వూకంటి రవి కుమార్, కాటిరాల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# సివిక్స్ అధ్యాపకున్ని నియమించాలి

## – మధ్యాహ్న భోజనం హామీ అమలు చేయాలి, – పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి జె.గణేష్




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ సబ్జెక్ట అధ్యాపకుని నియమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఇచ్చిన మధ్యాహ్న భోజనం హామీని అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి జె.గణేష్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు జిల్లాలోని పలు జూనియర్ కళాశాలలో హిస్టరీ, సివిక్స్ సబ్జెక్టు కలిపి ఒకరే అధ్యాపకుని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నియమిస్తు వస్తుందని, హిస్టరీ సబ్జెక్ట్ బోధించే అధ్యాపకుడే సివిక్స్ సబ్జెక్టుని బోధించడం జరుగుతుందన్నారు. ఒక అధ్యాపకుడే రెండు సబ్జెక్టులు బోధించడం వలన అధ్యాపకులకు భారంగా, విద్యార్థులకు ఇబ్బం దికరంగా ఉందని, తక్షణమే సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకుని నియమించాలని, ఈ సమస్యపై గతంలో ఇంటర్ బోర్డు అధికారులకు, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు. పరిష్కారం మాత్రం చూపలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని దీని ద్వారా ఉపాధి అవకాశం పెరిగే అవకాశం కూడా ఉందని, అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు, అనిత, రమ్య, సంగీత, రవి, నవీన్, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## – ఏఐటీయుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని, ఉపాధ్యక్షులు కిష్టాఫర్లు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని,లాభాల్లో వాటాను కాంట్రాక్ట్ కార్మికులకు నిర్ణయించి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటియుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్‌లో వాటర్ సప్లై, సెంట్రల్ వర్క్‌షాప్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకుండా పాలకవర్గాలు, యాజమాన్యం తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నాయని అరకొర వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేయాల్సి వస్తుందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలను పెంచి అమలు చేయాలని, సింగరేణి కంపెనీ వేలకోట్ల రూపాయల లాభాల్లో నడుస్తుందని ఆ లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె



సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రబ్బాని, రమేష్, రామ్‌శంకర్, కాంట్రాక్ట్ కార్మికులు గుర్రం శ్రీనివాస్, రాజు, సూర్య, ప్రసాద్, భాస్కర్, గణేష్, కృష్ణ, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పత్రి పంపిణీ



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–

వినాయక చవితిని పునస్క రించుకొని చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు ఉచితంగా వినాయక చవితి పత్రిని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో వినాయక మండపాలకు, గ్రామస్తులకు, చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య తన సిబ్బందితో కలిసి భక్తులకు మట్టి విగ్రహాలను, పత్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా పర్యావరణాన్ని హాని కలిగించే విగ్రహాల కంటే మట్టి విగ్రహాలని భక్తులు అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. అడవిలో లభించే పత్రిని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భక్తులందరికీ ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్, సెక్షన్, ఆఫీసర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–

సీఎం రిలీఫ్ ఫండుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు బియ్యని అరుణ, కొలిపాక సాంబయ్య లకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యచెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వైస్ ఎంపీపీ మండల రాము, ఇందిరానగర్ మాజీ సర్పంచ్ పాయం లలిత, కాకటి భార్గవ్, బండి ఆనంద్,దండుగుల శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గణపతి ప్రతిమల పంపిణి



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –

జిల్లా ఆర్య వైశ్య మహా సభ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్‌ఆఫీస్ సెంటర్‌లో, శ్రీ కళ్యాణి జువెలర్స్ షాప్ వద్ద, శ్రీనగర్ 3వ లైన్‌లో గల శ్రీ చండీ పీఠం వద్ద జిల్లా అధ్యక్షులు దారా రమేష్ తనయుడు దారా దైవఅశ్వంత్ (ఆస్ట్రేలియా) సహకారంతో వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 500 మంది భక్తులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి ప్రతిమలను అందచేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, జిల్లా అధ్యక్షులు ధారా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల జనరల్ సెక్రటరీ తల్లాడ సాయి, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు గుడాల అచ్యుతం, దాచేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా నగేష్, చుంచుపల్లి మండల ఆర్య వైశ్య ప్రముఖులు, కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వినాయక మట్టి ప్రమిదలు పంపిణి చేసిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** గణేష్ నవరాత్రులు సందర్భంగా ప్రతిష్టించే వినాయక మట్టి ప్రమిదలను శుక్రవారం మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు పంపిణి చేశారు. నేను సైతం పౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలుష్యన్ని నివారించే దిశలో వినాయకుని మట్టి ప్రమీదలను ఉచితంగా పంపిణి చేసి వినాయక చవితి ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వేదపండితులు కామవరపు విజయమారుతీ శర్మ, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, బీజేపీ నాయకులు దారా నాగేశ్వరావు, నేను సైతం పౌండేషన్ భాద్యులు తంబళ్ల రవి, రంజీత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ హెడ్మాస్టర్‌గా ఎన్నికైన టీవీఆర్ఎన్ స్వామి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్కూల్ ఎడ్యుకేషన్ లో జిల్లా లెవెల్ ల్లో ఉత్తమ హెడ్మాస్టర్ గా ఇల్లందుకు చెందిన మెయిన్ రోడ్డు పాఠశాల హెడ్మాస్టర్ టీవీఆర్ఎన్ స్వామి ఎన్నికై అవార్డును పొందారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఇల్లందులోనే పుట్టి పెరిగి ఉన్నత చదువులు చదివిన టీవీఆర్ఎన్ స్వామి తాను చదివిన పాఠశాలకే హెడ్మాస్టర్ గా పనిచేయడం ఆశ్చర్యకరంగా అభినందించదగ్గ విషయంగా పట్టణ ప్రజలు భావిస్తున్నారు. తాను మెయిన్ రోడ్డు పాఠశాల హెచ్ఎం గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఆ పాఠశాల విద్యా ప్రమాణాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సాధించారు. ప్రభుత్వ పాఠశాలల పరంగా చూస్తే గతంలో మండల స్థాయి ర్యాంకు ఆ పాఠశాల విద్యార్థినికే రావటం తన కృషికి నిదర్శనంగా చెప్పవచ్చు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,పేరెంట్స్ కి జవాబు దారిగా బాధ్యతగా పాఠశాల అభివృద్ధికి విద్యా ప్రమాణాల పురోభివృద్ధికి తోడ్పడుతుండటం తోనే ఈ అవార్డును సొంతం చేసుకున్నాడని పలువురు పేర్కొంటున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇప్పించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణం 5వ వార్డుకు చెందిన షేక్ మస్తాన్ వలి హార్ట్ పేషంట్ తన హార్ట్ సర్జరీ విషయమై దరఖాస్తు చేసుకోవడంతో ఎమ్మెల్యే కృషితో మంజూరైన 36వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకురాలు చిల్లా విజయభారతి చేతుల మీదుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము,19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, నాయకులు బోళ్ల సూర్యం, మాజీ కౌన్సిలర్ బడుగు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకం

### జర్నలిస్ట్ డే వేడుకల్లో ఎంపీడీవో జమలారెడ్డి

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- ప్రస్తుత సమాజ అభివృద్ధిలో జర్నలిస్టులు కీలకమని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో జరిగిన ప్రపంచ జరల్నిస్టుల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎంపీడీవో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, సూపరింటెండెంట్ రవికుమార్ ను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా, మెమోంటోతో సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా జర్నలిస్టులు ఉండి ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషిచేస్తున్నారని, నాలుగోస్తంభం జర్నలిస్టులే అనడానికి ఇంతకంటే మరో నిదర్శనం లేదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, మండలంలో ఏ సమస్య ఉన్నా తనవంతు సహాయం మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కు ఉంటుందన్నారు. నిజాయితీగా వాస్తవాలను ప్రచురిస్తూ ప్రజలకు పత్రికలపై జర్నలిస్టులు నమ్మకాన్ని



పెంచుతున్నారన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులను జూనియర్ పాత్రికేయులు శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మోహనరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, గౌరవ సలహాదారులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్, సభ్యులు దుద్దుకూరి మురళి, రాంబాబు, రాము, మారుడి చంద్రశేఖర్ రెడ్డి, తేజావత్ గాంధీ, రమేష్, మహేష్, అన్వేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన యువతకు జీవనోపాధికి ఉపాధి

### గిరిజన యువత తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి

### భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ వెల్లడి

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసి,గిరిజన యువతకు తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి పొంది జీవనోపాధి కల్పించడానికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తేనెటీగల పెంపకం కోఆర్డినేటర్, ప్రొఫెసర్, హార్టికల్చర్ సైంటిస్ట్‌తో తన ఛాంబర్‌లో తేనెటీగల పెంపకం , కొత్తగూడెంలోని గరిమెళ్ళ పాడు నర్సరీ, హార్టికల్చర్ను అభివృద్ధి పరచడానికి సంబంధించిన అంశాల గురించి వారి ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువకులకు తేనెటీగల పెంపకం ద్వారా వైటిసి భద్రాచలం, కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం లలో మూడు రోజుల ఉచితంగా శిక్షణ అందించి వారికి తేనెను మార్కెటింగ్ చేసుకోవడానికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు



ఆయన అన్నారు. ఆసక్తిగల యువకులు ఈనెల 12వ తేదీ వరకు ఐటీడీఏ కార్యాలయంలోని భవిత సెల్‌లో దరఖాస్తు సమర్పించాలని ఆయన అన్నారు. అలాగే గరిమెళ్ళ పాడు హెచ్ఎన్ టిసి నర్సరీని అభివృద్ధి పరుచుటకు ఐటీడీఏ ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ప్రొఫెసర్లు ఒక టీం గా ఏర్పడి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, తేనెటీగల పెంపకం కోఆర్డినేటర్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణమ్మ, హార్టికల్చర్ సైంటిస్ట్ శివ పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టుకు గండి పడి దిగువన గల పంట పొలాలు దెబ్బతిని సంబంధిత రైతులు నష్టపోవడం జరిగింది. ఈ విషయంపై రైతులకు త్వరగా నష్టపరిహారం అందించే దిశగా పంట నష్టాన్ని అధికారులు అంచనా వేసి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శివ రామకృష్ణ, ఎఇఓలు



షాకీరాభాను తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో భక్తులకు పలు సంఘాల ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి తయారు చేసిన విఘ్నేశ్వరుడి ప్రతిమలను పంపిణీ చేశారు. అశ్వారావుపేట వాసవిక్లబ్, లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో శుక్రవారం వీటిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్థానిక సిఐ కరుణాకర్ చేతుల మీదుగా వీటిని అందజేయడం జరిగింది. అనంతరం సిఐ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని మట్టి విగ్రహాలను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా సంఘాల బాధ్యులు, గ్రామ పెద్దలు తదితరుల పాల్గొన్నారు.



## గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పము పుస్తకముల పంపిణీ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పము పుస్తకములు పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్నిబిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం చేయడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్లాష్ ఆఫ్ పారిస్ గణేశుని తీసుకొని నిమజ్జనం చేస్తున్నారని, దానివల్ల నీరు కలుషితమై ఎక్కువగా అనారోగ్యం క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తొమ్మిది రోజులు జరిగే నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో గాంధీ ఫౌండేషన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్, తోటకూరి సాయికుమార్, శ్రావణ్, కిరణ్, సంగ్లోత్, రంజిత్, నవీన్, మీరావలి, ప్రమోద్, ప్రవీణ్, ఉదయ్ కృష్ణ, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మువ్వా విజయ్ బాబు జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని పర్సా కాంప్లెక్స్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోకో కోల- మల్లెల నరసింహారావు, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఇనపనూరి జమలయ్య, లాకావత్ రాజు, రుంజ శ్రీను, మల్లెల రవి రాజా, కార్యకర్తలు, అభిమానులు, పివిఆర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో జర్నలిస్ట్ డే సందర్భంగా పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, గుండాల సీఐ ఎల్ రవీందర్, ఎస్సై రాజమౌళి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ వాటి పరిష్కారానికై నిత్యం కృషి చేసే పాత్రికేయులకు జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వాటికి పరిష్కార మార్గాలను చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ మండల కమిటీ సభ్యులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన కల్వర్టు నిలిచిపోయిన పార్థివదేహ వాహనం





### అనారోగ్యంతో మృతిచెందిన గిరిజనుడు

### ట్రాక్టర్ లో మృత దేహం తరలింపు

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల కేంద్రం నుండి లక్ష్మీపురం వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు వరద ఉధృతికి కూలిపోవడంతో ఆ మార్గంలో వెళ్లే లక్ష్మీపురం పెద వెంకటపురం సింగారం గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సింగారం గ్రామానికి చెందిన కొమరం చిన్నరామయ్య గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. లక్ష్మీపురం వద్ద ఉన్న కల్వర్టు కూలిపోయి ఉండటంతో ప్రభుత్వ పార్థివదేహ వాహనం వెళ్లే మార్గం లేక కల్వర్టుకు ఇవతల వైపే నిలిపివేయడం జరిగింది. మృతదేహాన్ని గ్రామస్తులు ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు నానా ఇబ్బందులు పడ్డారు.వారం రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ చినరామయ్య సరైన వైద్యం చేయించుకోవడానికి వైద్యశాలకు వెళ్ళేందుకు మార్గంలేక ప్రాణపాయస్థితికి చేరుకున్నాడని వర్షాలు కొంచెం తగ్గుముఖం పట్టడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద వెంకటాపురం సింగారం గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పలుమార్లు విన్నవించిన నేటికీ సమస్యను పరిష్కరించలేదని ఇప్పటికే సరైన సమయానికి వైద్యం అందక అనేకమంది ప్రాణాలు గాలిలో కలిశాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం కల్పించుకొని కూలిపోయిన కల్వర్టులను నిర్మించి రోడ్డు శాంక్షన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)-** తెలంగాణ పిసిసి చీఫ్‌గా మహేశ్వర్ గౌడ్ నియమకం పట్ల టిపిసిసి సభ్యులు ఎస్ కే జానీ,ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డదానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు, ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు గూ డా బాబురావు, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, మండల మాజీ అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు, కత్తి పోశం, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాలి పెల్లి స్వరూప, ప్రధాన కార్యదర్శి మేదరి నిర్మల, చెంచమ్మ వెంకటనారాయణ, ఐ జాగ్ తదితరులు అషం వెళ్లి వచ్చారు. ఇప్పటివరకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ గౌడ్ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించాలని, బీసీ నేతగా హైదరాబాద్ సిటీలో మంచి పేరు ఉన్నదని, ఆయన నాయకత్వంలో పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## కిన్నెరసాని గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు వెంకన్నకు రాష్ట్ర అవార్డు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** గురుపూజ దినోత్సవం సందర్భంగా గిరిజన గురుకులాలు రాష్ట్రస్థాయిలో ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయులలో కిన్నెరసానీ గిరిజన గురుకులంలో పనిచేస్తున్న ఆర్ట్ ఉపాధ్యాయుడు ధరావత్ వెంకన్న కి చోటు దక్కింది. ఈ కార్యక్రమం హైదరాబాదులోని గిరిజన గురుకుల కేంద్ర కార్యాలయం దామోదరం సంజీవయ్య భవన్, మాసబ్ ట్యాంక్ లో జరిగింది ఇందులో ఎంపికైన ఉపాధ్యాయులను గిరిజన గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి ఐఏఎస్,డిప్యూటీ సెక్రెటరీస్ డిఎస్ వెంకన్న , లింగారెడ్డి, ఇతర అధికారులు ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించారు.కిన్నెరసాని గిరిజన గురుకులంలో ఆర్ట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ధరావత్ వెంకన్నకి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ డేవిడ్ , సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్టుల డే



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** జర్నలిస్టుల డే సందర్భంగా ఈ పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జర్నలిస్టుల డే జరుపుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేమూల కొండలరావు, సీనియర్ జర్నలిస్ట్ చంద్ర నర్సింహారావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జర్నలిస్టులు ఎడ్లపల్లి శ్రీనివాసరావు, జగదీష్, మహేష్, అఠపాల వెంగళరావు, వనమా శ్రీనివాసరావు, దారా శ్రీనివాసరావు, అల్లాడి రమేష్, పిట్టల సంపత్, మద్దినేని నవీన్, శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు డ్రైడే కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలి

### మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అయ్యన్నపాలెం గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి యాంటీ లార్వాయర్ డి వాటరింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం ఇండ్లలో ఉన్న పాత నీటిని పూర్తిగా తొలగించి కొత్తనీటిని నింపుకోవాలన్నారు. అలాగే ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, వంటి జ్వరాలు, వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైడే కార్యక్రమం హెల్త్ సూపర్వైజర్ ఎస్ పూర్ణ రావు, ఎం బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు పుల్లమ్మ, రాధ, ఆశా కార్యకర్త రుక్మిణి, బ్లీడింగ్ చెక్కర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో వైద్యశిబిరం



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీపురం గ్రామంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యురాలు సంఘమిత్ర మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తాగే నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని తాగాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని నిల్వ ఉన్న వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల వృద్ధి చెందకుండా నివారించుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్డు పెట్టి ఉన్న ఎడల దోమల సంతతి పెరిగే అవకాశం ఉందన్నారు. దోమల సంతతిని పెరగకుండా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు జ్వరం కానీ ఇతర వ్యాధులు సోకినా వెంటనే మీ గ్రామంలో ఉండే ఆశాలకు కానీ ఏఎన్ఎంలకు కానీ సంప్రదించి తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు వర్షాలు అధికంగా కురవడం వలన గర్భిణీలు ఇబ్బంది పడే అవకాశం ఉంది కాబట్టి , ముందుగానే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, ఏఎన్ఎం సుగుణావతి , ఆశా వర్కర్ మౌనిక, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ కు సమ్మె నోటీస్ అందించిన హాస్పిటల్ కాంటాక్ట్ కార్మికులు



**పాల్వంచ, సూర్య(మేజర్‌న్యూస్)–** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేయుచున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు గత నాలుగు నెలల నుండి కాంట్రాక్టర్లు జీతాలు ఇవ్వడం లేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పేర్కొన్నది. ఈ విషయంపై టీవీవీపి కమిషనర్ కు ఇప్పటికీ రెండుసార్లు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం మూడోసారి సమ్మె నోటిస్ ఇస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో ఉన్నటువంటి ఏరియా హాస్పిటల్ లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులను కలుపుకొని సమ్మె నోటీసులు ఇచ్చి నిరసన ఆందోళన కార్యక్రమాలు చెయ్యనున్నట్లు యూనియన్ జిల్లా నాయకులు లో దుర్గ శుక్రవారం పాల్వంచ ఏరియా హాస్పిటల్ సూపడెంట్ రాం ప్రసాద్కు సమ్మె నోటిస్ అందించారు. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, పద్మ, రమ, దుర్గ ప్రసాద్, రాము, విజయ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ : రమేష్ రాథోడ్

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని కెఎస్‌పి రోడ్ లోని అక్షయ మోటర్ ఏడియంస్ షో రూమ్ ముందు గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో జల కాలుష్యం నివారణ కొరకు వారి కుమారుడు లెనిన్ రాథోడ్ చేతుల మీద వినాయక మట్టి ప్రతిమలతో పాటు పర్యావరణ పరిరక్షణ కొరకు ఔషధ మొక్కలు ,పండ్ల మొక్కలను మొక్కల పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ, జీవ సమతుల్యత అందరి బాధ్యత అనీ, స్వచ్ఛందంగా గత 12 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూజించి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతున్న నేపథ్యంలో మట్టి ప్రతిమలను తయారు చేపించి పంపిణీ చేయడం జరుగుతుందనీ పేర్కొన్నారు.




ఈ కార్యక్రమంలో బానోత్ ప్రవీణ్, భరత్ కుమార్, తేజావత్ వెంకట్ చాపరాలపల్లి ప్రధానోపాధ్యాయులు, చందు, మోహన్ తేజావత్ మూడ్ చిరంజీవి, లకావత్ రాజేందర్, పరశురాం, అనిల్, కార్తీక్, రూప్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## కుక్క అడ్డు రావడంతో బైకు పైనుంచి పడి వృద్ధురాలు మృతి



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ద్విచక్ర వాహనానికి కుక్క ఒక్కసారిగా అడ్డు రావడంతో బైక్ పై వెళ్తున్న వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది వివరాలకు వెళ్తే కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన బత్తుల ఆదెమ్మ (60) కు ఆరోగ్యం బాగోలేక పోవడంతో తన కుమారుడు బత్తుల కృష్ణతో కలిసి ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వెళ్లి ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అయ్యన్నపాలెం పెట్రోల్ బంకు సమీపంలో ద్విచక్ర వాహనానికి కుక్క ఒక్కసారిగా అడ్డు రావడంతో తన కుమారుడు సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనక కూర్చున్న ఆదెమ్మ అదుపుతప్పి రోడ్డుపై బలంగా పడింది. వెంటనే తన కుమారుడు, స్థానికులు చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తీసుకెళ్లారు. వృద్ధురాలని పరిశీలించిన వైద్యులు ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. ఆదెమ్మకు ఇద్దరు సంతానం, భర్త తిరుపతయ్య పది సంవత్సరాల క్రితం ఓ ప్రమాదంలో మృతి చెందాడు. మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణ పరిధిలో గాంధీనగర్ ఐదో వార్డులో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు శుక్రవారం దాట్ల బాలయ్య చేతుల మీదుగా జరిగిన అన్నదాన కార్యక్రమా తో ముగిశాయి. గాంధీ నగర్ లో 1951 వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. ఆగష్టు 5 తేదీన ప్రారంభమై నఉత్సవాలు ఈ నెల 6 తారీకు ముగిసినాయి. ఈ కార్యక్రమంలో పూజారి భాస్కర్ దాస్, ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరావు, కేసు వెంకటేశ్వ ర్లు, దారా నరసింహారావు, బి భాను కుమార్, నాని, అలవాల సందీప్, శిరీష, వీరన్న, నాగమణి, బంకరాము ఏడుకొండలు, గంగపురి యశ్వంత్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలు గొర్రెలకు పిపిఆర్ టీకా కార్యక్రమం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు మేకలు గొర్రెలకు చీడపారుడు వ్యాధి సోకకుండా టీకా కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పశుసంవర్ధక శాఖ ఎల్ ఎస్ ఏ రోళ్ళకంటి రమేష్ బాబు మాట్లాడుతూ మేకలు గొర్రెలకు చీడ పారుడు వ్యాధి సోకకుండా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కనుక మేకలు గొర్రెల కు ముందస్తుగా పిపిఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఓఎస్. డి గణేష్ బాబు గోపాల మిత్రలు ఎస్ డి యూనిస్ పాషా, నారాయణ, రామ్మూర్తి, సుజాత, సుధాకర్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.ద

## పాషా దీక్ష కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పద్మావతి సంపూర్ణ మద్దతు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ఓల్డ్ పెన్షన్ స్కీం కోసం 108 రోజుల ఫలహార దీక్ష చేస్తున్న జాకారం హెచ్ .యం పాష కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపికైన లింగాల పద్మావతి సంపూర్ణ మద్దతుతెలిపారు.ఈ సంధర్భంగా పద్మావతి మాట్లాడుతూ పాషా చేస్తున్న దీక్ష గురువారంతో 68 వ రోజుకు చేసుకుంటుందని,ఉపాద్యాయుల సమస్యలు పరిష్కారం కోసం 108 రోజులు దీక్ష చేపట్టడం నిజంగా అభినందనీయమన్నారు.పాషా దీక్ష కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉపాద్యాయుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# మాచినేనిపేట గ్రామంలో వైద్య శిబిరం



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మాచినేనిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో జలుబు, దగ్గు, జ్వరం ఒళ్ళు నొప్పులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించి వైద్యం అందించారు. తీవ్ర జ్వరం తో బాధపడుతున్న వారి నుండి రక్త నమూనాలు సేకరించారు. బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించారు. గ్రామం లోని ప్రజలకు పరిసరాలు,పర్యావరణ,వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అధిక వర్షాల కారణంగా త్రాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, దాంతో జలుబు దగ్గు, ఒళ్ళు నొప్పులు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. అందువల్ల నీటిని వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు.ఇళ్ల చుట్టూ పరిసరాలలో మురుగునీరు, వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, దీర్ఘకాలంగా నిలువ ఉన్న మురుగునీటిలో దోమల లార్వా పెరిగి ప్రాణాంతకమైన మలేరియా,డెంగ్యూ,వైరల్ ఫీవర్, చికెన్ గునియా వంటి విష జ్వరాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

### ఐసిడిఎస్ సిడిపిఓ సలోమి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** వర్షాకాలం దృశ్య అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఐసిడిఎస్ సిడిపిఓ సలోని పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పోషణ మాస ఉత్సవాల్లో పాల్గొని చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు చేశారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ప్రీ స్కూల్ హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. వర్షాకాలం దృశ్య పిల్లలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి పోరాటాల దిక్సూచి జవ్వాజి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసి హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో జవ్వాజి లక్ష్మీనారాయణ ఇచ్చిన స్ఫూర్తి చిరకాలం దిక్సూచిలా ఉంటుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జవాజీ లక్ష్మీనారాయణ ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు దేశంలోని అటవీ ప్రాంతాల్లో అడవిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఆదివాసులపై ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని తద్వారా అడవి ప్రాంతాల్లో ఉన్నటువంటి అపారమైనటువంటి ఖనిజ సంపదను బొగ్గుతోపాటు ఇరవై ఒక్క రకాల ఖనిజన సంపాదలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రత్యేకమైన పరిస్థితిలో సంఘాలు ఐక్య కార్యాచరణను ప్రకటించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అడవి నుండి ఆదివాసిని వేరు చేసే కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గోవింద నరసింహారావు, పూనేం శ్రీను, యూత్ నాయకులు ఆజాద్, మోకాళ్ళ కన్నయ్య, చింత వెంకటేశ్వర్లు, సాంబయ్య, బొబ్బిలి రమేష్, సాహెబ్, రాజు, పాషా, బోబ్బిలి నగేష్, జవ్వాజి జోషి తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల నియమకానికి ఆహ్వానం

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) -** మండలకేంద్రంలోని స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్స్) నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వనజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల విద్యా కమీషనర్ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంగ్లీష్-1, ఎకనామిక్స్-1, కామర్స్-1 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకునే జనరల్; బిసి అభ్యర్థులకు సంబంధిత పీజి సబ్జెక్టుల్లో 55%, ఎస్సి, ఎస్టి అభ్యర్ధులకు 50% మార్కులు కలిగి ఉండాలని. సిహెచ్‌డి, నెట్, సెట్ కలిగిన అభ్యర్ధులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హత, ఆసిక్తి కలిగిన అభ్యర్ధులు ఈ నెల 10 తేది సాయంత్రం 4.30 గంటలలోపు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందచేయాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇట్టి పోస్టుల సెలక్షన్ కోసం ఇంటర్వూలు జరుగు తేదిని దరఖ్యాస్తు చేసుకున్న అభ్యర్ధులకు తదుపరి తెలియచేడయం జరుగుతుందని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో మోడెం వంశీకి గోల్డ్ మెడల్

### అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్



**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్)-** అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ 66 కేజిల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినా మోడెం వంశీని, కోచ్ గొంగడి వెంకట్రామిరెడ్డిని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ శుక్రవారం తన ఛాంబర్‌లో అభినందిచారు. మోడెం వంశీ పవర్ లిఫ్టింగ్ 66 కేజిల విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో రిపబ్లిక్ అఫ్ మాల్టా (యూరోపియన్ నేషన్) లో గత నెల 29న జరిగినా 66 కేజిల 2 2 662.50 కేజిల (బెంచ్-140, స్క్వాడ్-280 డెడ్‌లిఫ్ట్ 242.5) 20 మెడల్ (గోల్డ్) సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంశీని సత్కరించారు. భవిషత్తులో అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్ లో ఇంకా మెడల్స్ సాధించి జిల్లాకు పేరు తీసుకొనిరావాలని కొనియాడారు. మోడెం వంశీకి శిక్షణ ఇచ్చి ప్రోదాహించిన సిటి స్టైల్ జిఎం కోచ్ భద్రాచలం, పవర్ లిఫ్టింగ్ జిల్లా జనరల్ సెక్రెటరీ గొంగడి వెంకట్రామిరెడ్డిని జిల్లాలో ఇంకా మరింతమంది వంశీ లాంటి క్రీడాకారులను అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, ఎస్.జిఎఫ్ సెక్రటరీ వి.నరేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ భోగల. శ్రీనివాస్ రెడ్డి, డా॥ శివరాం కృష్ణ ప్రసాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ (పవర్ లిఫ్టింగ్), వి.మల్లేష్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, క్రీడా సంఘాల ప్రతినిధులు పీ.కాశిహుస్సేన్, ఈ.మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం... దైవ సమ్మతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్) –** కాలుష్యరహిత మట్టి గణపతులను పూజించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా దైవ సేవకు సమానమని జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణమండలి సభ్య కార్యదర్శి జితేష్.వి.పాటిల్ సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి పాఠశాల వద్ద ఉచిత మట్టి గణపతి ప్రతిమల పంపిణి స్టాల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న భక్తులకు గణపతి ప్రతిమలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాల వినియోగం గురించి ప్రాచుర్యం కల్పిస్తున్నారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, పాల్వంచ పరిధిలో 2 వేల మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా అందచేయనున్నారని తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రిస్తూ ప్రతిఒక్కరు పండుగను జరుపుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.

# ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: ఎస్సై సురేష్

**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** టేకులపల్లి మండల ప్రజలకు ఎస్సై పోగుల సురేష్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేస్తూ శుక్రవారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటన జారీచేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ... సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తిశ్రద్దలతో హిందువులు ఆరాధ్యదైవంగా ఆరాధిస్తార న్నారు. శాంతియుతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను మండల ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని అయన ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులు కలకాలం అందరిపై ఉండాలని అందరికీ మంచి ప్రసాదించాలని కోరారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిమజ్జనంకు బయలుదేరే సమయంలో విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త వహిస్తూ శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో భక్తిగీతాలు ఆలపిస్తూ నిమజ్జనంకు బయలుదేరాలని కోరారు.



# సీనియర్ జర్నలిస్ట్ "మోటమర్రి"కి ఆర్యవైశ్యుల చిరుసత్కారం



**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) -** 35 యేళ్ళుగా జర్నలిజంలో కొనసాగుతూ ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్న సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణకు ఆర్యవైశ్య సోదరులు జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి జర్నలిజాన్ని కొనసాగిస్తున్న మోటమర్రి రామకృష్ణ పత్రిక వ్యవస్థలో తొలినాళ్ళ నుండే పనిచేస్తున్నారని గుర్తుచేసుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తాను కూడా మారుతూ కాలానికి అనుగుణంగా నవయువకుడిలా పరిగెడుతున్న ఆయన నవయువ, ఈ వృత్తిని నమ్ముకొని రావాలనున్న ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, కార్యనిర్వాహకాధికారి గుణిపాటి సుధాకర్, కోశాధికారి నరేంద్ర ఋషికుమార్, దార కిరణ్, కొయ్యడ నగేష్, ఉప్పల శ్రీనివాస్, కొయ్యడ రాజశేఖర్, కూర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి రాంచరణ్ పాసీ – అబ్దుల్ నబీ

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** – సిపిఎం పట్టణ కమిటీ మాజీ సభ్యులు స్వర్గీయ రామ్ చరణ్ పాసి పేదల పక్షపాతిగా పార్టీలోపని చేసాడని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. రామ్ చరణ్ పాసి 15 వ వర్ధంతిని స్థానిక స్టేషన్ బస్తి లోని 20వ వార్డులో ఆయన స్వగృహంలో మన కుటుంబ సభ్యుల మధ్య మండల కమిటీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ శ్రేణులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలపాటు స్టేషన్ బస్తి లో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన నేత రామ్ చరణ్ అని అన్నారు. స్టేషన్ బస్తి లోనీ బుగ్గ వాగు నిర్మాణం కోసం పాదయాత్ర చేసి సింగరేణి పై వత్తిడి తెచ్చి సబ్ జైల్ బస్తీ నుండి స్టేషన్ బస్తి వరకు పెద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం కోసం పోరాడి విజయం సాధించిన విషయం గుర్తు చేశారు. అంతే కాక ప్రభుత్వ



స్థలాలు పంచాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 8 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన సతీమణి పార్టీ సీనియర్ నాయకురాలు ఫూల్ కుమారి,మన్యం మోహన్ రావు,వాసం రాము, వారి కుమారులు శేఖర్,జీవన్,వాసం మాధవి, పిల్లి కృష్ణ, బాలరాజు,సరిత, రూప,తరుణ్,చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# గుండాల రామాలయ నూతన కమిటీ ఎన్నిక




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**– గుండాల మండల కేంద్రంలోని రామాలయం నూతన కమిటీ ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తిరుకోళ్లూరి వెంకటేశ్వర్లు ( పట్వారి వెంకన్న), కార్యదర్శిగా యాసారపు సురేష్, కోశాధికారిగా కోడూరు శ్యామ్, గౌరవ అధ్యక్షులుగా మానాల వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి సత్యనారాయణ, ఇల్లందుల అప్పారావు, ఇల్లందుల నరసింహులు, ఈసం పాపారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ం

# సుభాన్ త్యాగాలకు గుర్తింపు ఏది ?

## ప్రాణాలు కాపాడినా పట్టించుకోరా ?

## సేవలను ప్రభుత్వం గుర్తించాలి...

## మైనారిటి జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా

**కొత్తగూడెం,సూర్య (మేజర్గ న్యూస్)**– వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంలోను ప్రకాష్ నగర్ లో పోటెత్తిన వరదలలో చిక్కుకున్న 9 మంది వరద బాధితులను ప్రాణాలకు తెగించి కాపాడిన సుభాన్ త్యాగానికి సరైన గుర్తింపు లేకుండా పోయిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విఫలమైన చోట సుభాన్ తన ప్రాణాలను అడ్డుగా పెట్టి 9 మంది ప్రాణాలను కాపాడి, వారి కుటుంబాలలో ఆనందాలను నింపడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసినా, కనీసం ప్రభుత్వ అధికారులు కాని, స్థానిక మంత్రులు కాని స్పందించక పోవటం బాధగా ఉందన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ప్రభుత్వం సహాయక చర్యల చేయ్యలేక, చేతులు ముడుచుకుని దేవునిపై భారం మోపితే, ఆ భగవంతుడే సుభాని రూపంలో వచ్చి వారిని కాపాడాడని, సుభాని



సేవలను గుర్తించటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా సుభాన్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాలో గల ముగ్గురు మంత్రులు, ముఖ్యమంత్రి గుర్తించి ఆయనను అభినందించి, ప్రభుత్వ పరంగా అండదండలందించాలని యాకూబ్ పాషా కోరారు.

# టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్

## శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**– కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పీసీసీ కొత్త ఛీఫ్ గా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారు. ప్రస్తుతం తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ మూడేళ్ల పాటు టిపీసీసీ పదవిలో కొనసాగనున్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నుంచి పీసీసీ చీఫ్ గా ఎదిగిన మహేశ్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని ఆయన అన్నారు.



# తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ అరెస్టు అక్రమం

## ఇల్లందు టిఆర్ఎస్ నాయకులు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ అరెస్ట్ అక్రమమని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దిండుగల రాజేందర్, నాయకులు సిలువ సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వరరావు, ఎస్ రంగనాథ్, జాఫర్ హుస్సేన్, జెకె శ్రీనివాస్, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, సంధ ప్రవీణ్ ఆరోపించారు. శుక్రవారం నాడు పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ సిసిఎస్ పోలీస్లు ఇంటినుండి తరలించి బషీర్బాగ్ సిసిఎస్ పోలీస్ స్టేషన్‌లో అప్రజాస్వామ్యముగా 8 గంటల పాటు నిర్భందించడం అక్రమం, చట్టవిరుద్దమని అన్నారు. ప్రజాపాలన పేరిట పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తముగా సోషల్ మీడియాలో క్రీయాసీలకముగా ఉండి ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతున్న వారిని ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా,కారణాలు తెలియచేయకుండా చట్ట విరుద్ధముగా



నిర్భందించడం సిగ్గుమాలిన చర్యఅని, ఇటువంటి అప్రాజాస్వామిక చర్యలను తీవ్రముగా ఖండిస్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతులను అడ్డుకుందామనుకుంటే ,అది కాంగ్రెస్ ప్రభుత్వ మూర?త్వమేనని, తెలంగాణా ప్రజల రక్తములోనే నిర్భంధాలను, నిరంకుషాని ప్రతిఘటించే గుణము ఉన్నదని గమనించి నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే తెలంగాణ వాధుల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.



మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య పనులలో నిర్విరామంగా శ్రమిస్తున్న మీ సేవలు వెలకట్టలేనివి అని మున్సిపల్ సిబ్బందితో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటిస్తూ వారిని అభినందించారు.

# మున్నేరు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

## సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**ఖమ్మం (సూర్య బ్యూరో)** ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పంపించిన నిత్యవసర సరుకులను మున్నేరు వరద బాధితులకు డివిజన్ వారిగా కేటాయించి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నుండి వాహనాలకు జెండా ఊపి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు



ఆర్.జె.సి కృష్ణ, బి రెడ్డి, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మరియు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



